18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 06 మార్చి 2025 | పేజీలు 14

## అప్పర్ పెన్నార్ ప్రాజెక్టును పూర్తి చేయండి..

పరిటాల సునీత

**36పంచాయతీలలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి..**

**పీఏబిఆర్ నుంచి తాగునీరు అందించే పథకాన్ని పూర్తి చేయాలన్న ఎమ్మెల్యే సునీత..**



రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యను పరిష్కరించాలని.. అసెంబ్లీ లో ఎమ్మెల్యే పరిటాల సునీత సభ దృష్టికి తీసుకెళ్లారు. జీరో అవర్ మరియు డిమాండ్స్ పై జరిగిన చర్చలో భాగంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడారు. దశాబ్దాలుగా కలలు కంటున్న నదుల అనుసంధానాన్ని నిజం చేసిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి

02



## టచ్ చేసి చూడు!

నగరం నడిబొడ్డున ప్రభుత్వ స్థలంలో అదే అదే మన అనంతపురం క్లబ్ లో అది కూడా జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా ఉన్నచోట అనధికారికంగా ఒక వైన్ షాప్ ఏర్పాటు చేయడమే కాకుండా, దానికి మళ్లీ తగదునమ్మా అన్నట్లు ఓ తోక లాంటి పర్మిట్ రూము ( మందు బాబులను కూర్చోబెట్టి తాగించేందుకు ) నిర్మాణ పనులు చకచకా సాగుతూ ఉండడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

అనంతపురం, మేజర్ న్యూస్

- నగరం నడిబొడ్డున సింధూర వైన్ బరితెగింపు
- అనధికారికంగా క్లబ్‌లో పర్మిట్ రూమ్ నిర్మాణపనులు
- చక్రం తిప్పిన ఓ వైసిపి నాయకుడు
- జిల్లా కలెక్టర్‌కు ప్రజా ప్రతినిధి ఫిర్యాదు బుట్ట దాఖలు

### చక్రం తిప్పుతున్న ఓ వైసీపీ నాయకుడు

అనంతపురం క్లబ్‌కు కమిటీ లేదు, ఎన్నికలు అసలే జరగలేదు. గుజిరిగా పాతుకుని పోయిన ఓ వైసిపి నాయకుడు అంతా తానే అన్నట్లుగా అధికారంలో కూటమి ప్రభుత్వం ఉన్నప్పటికీ ఆ ప్రదేశంలో చక్రం తిప్పుతూ ఉండడం విశేషం. ఆ వైసిపి నేత కనుసన్నల్లోనే అక్కడ వ్యవహారం నడుస్తూ ఉండడంతో అనధికారికంగా ఓ వైన్ షాప్ ఏర్పాటుతో పాటు పర్మిట్ రూము నిర్మాణం జిల్లా కలెక్టర్ కు తెలియనివ్వకుండా జరుగుతుండడం విశేషం.జిల్లా **కలెక్టర్‌కు, ఎమ్మెల్యే ఫిర్యాదు చేసినా బుట్ట దాఖలు** అనంతపురం క్లబ్ లో వైన్ షాప్ ఏర్పటుతోపాటు అనధికారికంగా పర్మిట్ రూమ్ నిర్మాణ పనులు జరుగుతూ ఉండడం పై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారని తెలిసింది.

02



ఎంపీడీవో కార్యాలయంలో

## సైబర్ క్రైమ్..

**రూ.కోటి హామ్ ఫట్...**

**నిధులను పక్కదారి పట్టించిన ఇంటి దొంగ ఎవరు..?**

**నేడో రేపో జిల్లా ఎస్పీకి ఫిర్యాదు..**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని ఓ ఎంపీడీవో కార్యాలయంలో సైబర్ క్రైమ్ చోటుచేసుకుంది. అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు దాదాపు రూ.కోటికి పైగా నిధులను పక్కదారి పట్టించి నట్లు తెలిసింది. అయితే ఎవరు ఆ ఎంపీడీవో కు తెలియకుండా లాగిన్ అయి నిధులను కాజేశారో అంతుచిక్కడం లేదు. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టలేరు అంటారు. అదేవిధంగా ఉంది వ్యవహారం. అంత పెద్ద మొత్తం

02



భూమికి...పచ్చాని రంగేసినట్లు...

## కనువిందు చేస్తున్న" హైవే"

**పచ్చని చెట్ల నుండి రంగురంగుల పూలతో...**

**పులకరిస్తున్న జాతీయ రహదారి**

**వేసవిలోనూ బాధ్యత మరువని సంరక్షకులు**

05



## అంపశయ్యపై చేనేత పరిశ్రమ

### అమాంతం పెరిగిన ముడి సరుకుల ధరలు

- అదే రీతిలో పెరగని పట్టు చీర ధర
- గిట్టుబాటు లేక తయారీకి వెనుకంజ వేస్తున్న మాస్టర్ వీవర్స్
- పనులు లేక కష్టాల్లో నేతన్న లు
- సబ్సిడీలు లేక ఇబ్బందుల్లో పరిశ్రమ
- ప్రభుత్వాలు ఆదుకోకపోతే పరిశ్రమ నిర్వీర్యమే... చేనేత సంఘాలు

వ్యవసాయ రంగం తర్వాత రెండో అతిపెద్ద పరిశ్రమ చేనేత పరిశ్రమ. పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఆ పరిశ్రమ ప్రస్తుతం అంపశయ్యపై నడుస్తోంది. ధర్మవరం అంటేనే చేనేత పరిశ్రమకు పెట్టింది పేరు. ధర్మవరం పట్టుచీర దేశంలోనే కాదు ఖండాంతరాల్లో సైతం ఖ్యాతిని పొందిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అంతటి ప్రాశస్త్యం గల చేనేత పరిశ్రమ నేడు నేతన్నలకు పనులు లేక చతికిల పడుతోంది. అందుకు ప్రధాన కారణం గిట్టుబాటు ధర లేకపోవడం, మరోవైపు విచ్చలవిడిగా పవర్ లూమ్స్ పై చీరలు తయారు కావడం.

ధర్మవరం మేజర్ న్యూస్:

ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతుండడం అదే రీతిలో నేతన్న తయారుచేసిన పట్టుచీర ధర పెరగకపోవడం వల్ల వాటి తయారీకి మాస్టర్స్ వీవర్స్ వెనుకాడుతున్నారు. నేతల ద్వారా పట్టుచీరను తయారు చేయించి వాటిని విక్రయించడం ద్వారా ఆదాయం వచ్చేది.

ప్రస్తుతం కాస్త ముడి సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోవడం తయారుచేసిన చీరకు మాత్రం ధర పెరగకపోవడం వల్ల తయారీకి మాస్టర్స్ వెనుకంజ వేసే పరిస్థితి ఏర్పడుతోంది. తయారు చేయించే మాస్టర్ వీవర్స్ కు ఆదాయం లేకపోవడం వల్ల కార్మికులకు పనులు కల్పించడానికి వెనుకంజవేస్తున్నారు.

03



## అక్రమ నిర్మాణాలపై కమిషనర్ విచారణ

### 'సూర్య' వార్తకు స్పందన



**గుత్తి, మేజర్ న్యూస్ :** గుత్తి మునిసిపాలిటీ పరిధిలోని గుత్తి, గుత్తి ఆర్ యస్ లోని అక్రమ నిర్మాణాల పై మునిసిపల్ కమీషనర్ జబ్బర్ మీయా విచారణ చేపట్టారు. మునిసిపల్ టౌన్ ప్లానింగ్ లో అవినీతి జలగలు అనే శీర్షిక తో సూర్య నేటి దిన పత్రికలో ప్రచురించగా కమీషనర్ స్పదించారు. బుధవారం కమీషనర్ జబ్బర్ మియా టౌన్ ప్లానింగ్ ప్రణాలిక విభాగం ఆధికారులతో అక్రమ భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అదేశించారు. అదేవిధంగా చట్టవ్యతిరేకంగా అక్రమంగా నిర్మాణం చేస్తున్న వారికి నోటీసులు జారీ చేసి వాటిని తొలగించాలని సూచించారు.

## కల్లు గీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

### గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ఏపీ కల్లు గీత కార్మికుల సంఘం



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలంలోని కల్లుగీత కార్మికుల ఐక్యత కోసం బుధవారం కూడేరు వీరాంజి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ఈత వనం పెంచడానికి ప్రభుత్వం వారు విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గీత కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని వారు కోరారు. ప్రభుత్వం గీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ నూతన కమిటీ ఎంపిక చేయడం సంతోషకరం అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆర్.బుగ్గప్ప, కార్యదర్శి వెంకటరాముడు, గౌరవ అధ్యక్షులు కృష్ణమూర్తి, నాగేంద్ర, ముత్యాలు, ఎర్రి స్వామి, రాజు, మరో 20 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నామన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో సైబర్ క్రైమ్...

▸▸ మొదటి పేజీ తరువాయి

ఒక్కసారిగా పక్కదారి పట్టడంతో ఎంపీడీవో కార్యాలయ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. విషయం కాస్త బయటకు పొక్కితే ఉద్యోగాలే పోతాయన్న భయాందోళన చెందుతున్నారని తెలిసింది. అయితే నేడో రేపో జిల్లా ఎస్పీని కలిసి ఫిర్యాదు చేసే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.

## కన్న కూతుర్నే హతమార్చిన తండ్రి

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కన్న కూతుర్నే హతమార్చాడు ఒక కసాయి తండ్రి. ఈ ఘటన గుంతకల్లు మండలం కసాపురం గ్రామ సమీపంలో చోటు చేసుకుంది. గుంతకల్లు పట్టణంలోని తిలక్ నగర్ లో నివాసముంటున్న రామాంజనేయులు అనే వ్యక్తి యొక్క కుమార్తె భారతి ఓ అబ్బాయిని ప్రేమించింది. ఆ అబ్బాయిని పెళ్లి చేసుకుంటానంటూ తండ్రితో వాదించింది. ప్రేమ వ్యవహారంలో తమ మాట వినలేదని కారణంగా కోపోద్రిక్తుడైన తండ్రి రామాంజనేయులు తన కుమార్తె భారతి(19)ని హత్య చేశాడు. ప్రేమించిన అబ్బాయిని పెళ్లి చేసుకుంటానన్నందుకు కూతురిని అత్యంత దారుణంగా హతమార్చి కసాపురం గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో కూతురు మృత దేహం పై పెట్రోల్ పోసి తగలబెట్టాడు. అయితే తన కూతుర్ని చంపినా బాధను భరించలేక తన కూతుర్ని తానే చంపానంటూ కసాపురం పోలీసులు ఎదుట లొంగిపోయాడు. తండ్రి స్టేషన్లో లొంగిపోవడంతో ఈ హత్య ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. దీంతో ప్రత్యేక బృందాలుగా ఏర్పడిన కసాపురం పోలీసులు హంద్రీ నీవా కాలవ గట్టు వెంబడి గాలిస్తూ ఉండగా అది నీమా కాల్వ గట్టు సమీపంలో ఉన్న అటవీ ప్రాంతంలో కాలి పడి ఉన్న భారతి మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కసాపురం పోలీసులు పూర్తి దర్యాప్తు చేపట్టారు.



## అప్పర్ పెన్నార్ ప్రాజెక్టును పూర్తి చేయండి..

▸▸ మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు నాయుడు అని అన్నారు. రాయలసీమలో వానలు గతి తప్పుతున్నాయని.. మరోవైపు సాగునీటి అవసరాలు నానాటికి పెరుగుతున్నాయన్నారు. గోదావరి నదిలో ప్రతియేటా వేల టిఎంసీల నీరు సముద్రంలో కలుస్తున్నాయని.. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి-బనకచర్ల అనుసందానం ద్వారా సీమకు జలహారం వేయాలని నిర్ణయించి కొత్త సాగునీటి ప్రాజెక్టుకు రూపకల్పన చేశారన్నారు. అయితే మా జిల్లాలోని అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు, భైరవానితిప్ప ప్రాజెక్టుల నిర్మాణం గురించి గత ప్రభుత్వంలో పట్టించుకోని విషయాన్ని సభ దృష్టికి తీసుకెళ్లారు. అప్పర్ పెన్నార్ ప్రాజెక్టు పూర్తయితే రాప్తాడు నియోజకవర్గంలో సుమారు 25 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరంది అభివృద్ధి చెందుతుందని.. హంద్రినీవా సుజల స్రవంతిలో భాగంగా రూ.804 కోట్ల వ్యయంతో జీడిపల్లి రిజర్వాయర్ నుంచి కృష్ణా జలాలను అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ కు తీసుకొచ్చేందుకు గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు గారు శిలాఫలకం వేసిన విజయాన్ని గుర్తు చేశారు. 2014-19 మధ్య మా అభ్యర్థన మేరకు అప్పర్ పెన్నార్ ప్రాజెక్టుకు, భైరవానితిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాలు తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారన్నారు. వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయిన ఈ ప్రాజెక్ట్ లు వీలైనంత త్వరగా పూర్తీ చేసి రైతులను ఆదుకోవాలని సభ ద్వారా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ఎండిపోయిన ప్రాంతానికి సాగునీరందించేందుకు ఆరోజు ఎన్టీఆర్ తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని... ఆయన కన్న కలలు ఆశయాలు నెరవేరాలంటే ఈ ప్రాజెక్టులు పూర్తి కావాలన్నారు. అలాగే హంద్రీ నీవా కాలువ లైనింగ్ పనులలో భాగంగా డిస్ట్రిబ్యూటరీలు ఏర్పాటు చేసి మా నియోజకవర్గంలో చెరువులకు నీరు వదలడానికి తూములు ఏర్పాటు చేయడంతో పాటు కాలువపై బ్రిడ్జిలు నిర్మించాలని, భూములిచ్చిన రైతులకు పరిహారం త్వరగా ఇవ్వాలని సభ ద్వారా మరొక్కసారి ప్రభుత్వాన్ని కోరారు. అలాగే అనంతపురం రూరల్ మండలం పరిధిలోని నడిమివంక వర్షాకాలంలో పొంగి.. కాలనీలు మునిగిపోతున్నాయని.. ఈ కాలువకు ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలన్నారు. కనగానపల్లి మండల కేంద్రంలో తీవ్ర వర్షాలకు తెగిపోయిన చెరువు మరమ్మత్తు పనులు చేపట్టడానికి నిధులు మంజూరు చేయాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. మరోవైపు మార్చి మొదటి వారంలోనే ఎండలు మండిపోతున్నాయని.. అనంతపురం జిల్లాలో తాగునీటి సమస్య ఎక్కువైందన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో మొత్తం 6 మండలాలు, 94 పంచాయతీలు ఉండగా.. ఇందులో అనంతపురం జిల్లా 3మండలాలలోని 19 పంచాయితీలు..శ్రీ సత్యసాయి జిల్లా 3మండలాలలోని 17పంచాయతీలు, మొత్తం 36 పంచాయతీల్లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. వేసవి దృష్ట్యా 36పంచాయతీలలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే 90కోట్లతో పీఏబిఆర్ రిజర్వాయర్ నుంచి ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాలకు త్రాగునీరు అందించే పథకం పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సునీత కోరారు.

## వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించండి

### లత్తవరం గ్రామంలో వడదెబ్బపై అవగాహన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వేసవి ఎండలు పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో గ్రామస్తులు వడదెబ్బ తగలకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్య విద్యా బోధకులు యు. వెంకటరమణ సూచించారు. మండలంలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని లత్తవరం గ్రామంలో బుధవారం వైద్యాధికారులు పి.వి అనికేత్, డాక్టర్ లక్ష్మీ చందన ఆధ్వర్యంలో యు వెంకటరమణ గ్రామస్తులకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎండలో ఎక్కువ తిరగడం వలన, నీరు సరిగా తీసుకోకపోవడం వలన శరీర ఉష్ణోగ్రత పెరిగి, శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వల్ల వడదెబ్బ కు గురి అవుతారని సూచించారు. తీవ్రమైన తలనొప్పి, తల తిరగడం, శరీర ఉష్ణోగ్రత పెరగడం, నీరసంగా ఉండడం లాంటివి వడదెబ్బ లక్షణాలుగా గుర్తు చేశారు. వడగాల్పులు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వడదెబ్బ బాధితులు సకాలంలో చికిత్స తీసుకోక నిర్లక్ష్యంగా ఉన్నట్లయితే ప్రాణాపాయం ఏర్పడుతుందని తెలిపారు. గర్భవతులు, వృద్ధులు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఎండలో తిరగకూడదని, వీరు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉందని అవగాహన కల్పించారు. చిన్న చిన్న జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బకు గురికాకుండా ప్రజలు తమను తాము రక్షించుకోవచ్చని చెప్పారు. ప్రజలు తమ పనులను ఉదయం 10 గంటలలోపు ముగించుకోవాలని, తప్పనిసరి అయితే తల పైన రుమాలు, లేదా టోపీ ధరించాలని, తెల్లటి, వదులుగా ఉన్న నూలు వస్త్రాలను ధరించాలని తెలిపారు. గంటకు లేదా అరగంటకు ఒకసారి ఒక గ్లాసు మంచినీరు తాగాలని, ఒకవేళ ఎవరైనా వడదెబ్బకు గురైనట్లయితే వారిని నీడ ప్రాంతానికి తరలించి, గాలి తగిలేటట్టు చూడాలని, తడి బట్టలు ఐస్ వాటర్ లో ఉంచి శరీరమంతా తుడవాలని, ఒకవేళ వ్యక్తి స్పృహ కోల్పోయినట్లయితే ఎటువంటి ద్రావణాన్ని త్రాగించరాదని వెంటనే 108 వాహనంలో ఆసుపత్రికి నిర్వహించాలని వివరించారు. వడదెబ్బతో శరీరంలో నీటి శాతం తగ్గిపోవడం వల్ల శరీరంలోని వివిధ అవయవాలు పాడైపోయే అవకాశం ఉందని, కాబట్టి ప్రతి గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం, లేదా అంగన్వాడి కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉచితంగా లభిస్తాయని, ఒక లీటర్ నీటిలో ఒక ఓఆర్ఎస్ పాకెట్ ను కరిగించి, ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని తయారుచేసి వడదెబ్బ బాధితులు తాగాలని సూచించారు. గ్రామాల్లో ఓఆర్ఎస్ అందుబాటులో లేకుంటే తమ ఇంట్లోనే చిటికెడు ఉప్పు చక్కెర కరిగించి ఆ నీటిని సేవించినట్లయితే శరీరం కోల్పోయిన లవణాలను తిరిగి పొంది ప్రాణాపాయం తప్పుతుందని తెలిపారు. వ్యవసాయ కూలీలు, దిన కూలీలు పై జాగ్రత్తలు పాటించడం ద్వారా వడదెబ్బకు గురికాకుండా తమను తాము రక్షించుకోవచ్చని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి పవన్ కళ్యాణ్, ఏఎన్ఎం చంద్రకళ, ఆశా కార్యకర్తలు అరుణ, సుజాత, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## చిరుత దాడిలో ఆవు దూడ మృతి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి తాండ లో అర్ధరాత్రి చిరుత పులి దాడిలో ఆవు దూడ మృతి చెందినట్లు బాధితురాలు కుసుమవతి తెలియజేశారు. సమాచారం అందిన వెంటనే మండల పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్, అటవీశాఖ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పెద్దన్న సంఘటన స్థలానికి వెళ్లి ఆవుదుడకు శవ పరీక్ష నిర్వహించి, ఆర్థిక సహాయం కొరకు అటవీ శాఖ వారికి సమర్పిస్తామని పశువైద్యాధికారి తెలిపారు. బాధితురాలు కుసుమావతి దూడ మరణంతో 20వేల రూపాయల నష్టం వాటిల్లిందని ప్రభుత్వమే ఆదుకోవాలని తెలియజేశారు.

## టచ్ చేసి చూడు!

▸▸ మొదటి పేజీ తరువాయి




జిల్లా కలెక్టర్ సైతం తనదైన రీతిలో స్పందించి విచారణ చేయండని అనంతపురం ఆర్డీవోకు రిఫర్ చేశారట, అయితే ఆ నిజాయితీ అధికారిపై ఏ పాలకుడు ఒత్తిళ్లు చేశారో ఏమో తెలియదు కానీ ఆ దిశగా చర్యలు తీసుకోవటానికి ఆ రెవెన్యూ అధికారి అడుగులు వేయకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉంటే ఇక తమను ఎవరు ఏమి చేయలేరు అన్న ధీమాతో సింధూర వైన్ షాప్ నిర్వాహకులు మరింత బరితెగించి వాహనాల పార్కింగ్ కూడా నడిరోడ్డులో ఏర్పాటు చేసుకునేలా వ్యవహరిస్తూ నిజంగా నిజాయితీ అని చెప్పుకునే ఏ అధికారికైనా దమ్ముంటే తాము ఏర్పాటు చేస్తున్న అనధికారిక పర్మిట్ రూమును తొలగించండి చూద్దాం అంటూ సవాల్ విసురుతున్నారని తెలిసింది.

## తాగునీటి, వీధి దీపాల సమస్యలపై శాశ్వత పరిష్కారం చూపాలి : సిపిఐ నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం లోని డోనిముక్కల రోడ్డు, ఇందిరమ్మ కాలనీ నందు తాగునీటి, వీధి దీపాల సమస్యల పరిష్కారానికై శాశ్వత పరిష్కారం చూపాలని చూపాలని మున్సిపల్ అధికారులను సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్, రూరల్ కార్యదర్శి రాము రాయల్, ఏఐ టీ యుసి మండల అధ్యక్షుడు సురేష్, సిపిఐ నాయకులు వినోద్, సిపిఐ సభ్యులు దాసరి శ్రీనివాసులు, మధు, నూర్ భాషా కోరారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి పట్టణ కార్యదర్శి గోపీనాథ్ రూరల్ కార్యదర్శి రాము రాయల్ ఏఐటియుసి మండల అధ్యక్షులు సురేష్ లు మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీ 2008 సంవత్సరంలో ఏర్పడింది. 17 ఏళ్ల కాలం అయిన నేటికీ మంచినీటి సమస్య వీధి దీపాల సమస్యలను పరిష్కారం చేయలేదు. 300 పై చిలుక ఇండ్లుకు తాగునీరు,వీధి దీపాలు లేక ఇబ్బంది పడుతున్నారు. వీరు దినసరి కూలీ పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. రాత్రిపూట విషపురుగులు సంచరిస్తూ ఉన్నాయి. గతంలో పసి పిల్లవాడు పాముకాటుకు గురై ప్రాణాలు వదిలాడు. ఇలాంటి ప్రజల యోగక్షేమాలు చూడవలసిన మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తిన పద్ధతుల్లో ఉన్నారు. ఈ ప్రాంతంలో ప్రజలకు అనుకూలంగా పబ్లిక్ కొళాయిలు వేసి, వీధి దీపాల ఏర్పాటు చేసి ప్రజలను ఆదుకోవాలని, లేకుంటే సిపిఐ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో పబ్లిక్ కుళాయిలు వేసి ప్రజలకు నీటి దప్పికను తీరుస్తామని మున్సిపల్ అధికారులకు హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు. డిఇ రామూర్తి, సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఇందిరమ్మ కాలనికి వచ్చి ప్రజల సమస్య విని పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# అంపశయ్యపై చేనేత పరిశ్రమ

▸▸ మొదటి పేజీ తరువాయి







ఆదాయం లేనప్పుడు పెట్టుబడులు పెట్టి నష్టానికి మేమెందుకు గురవుతాం అన్న భావనలో మాస్టర్స్ రివర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి అనంత జిల్లాలో దాదాపు 70000 పైగా ఉన్న చేనేత మగ్గాలు 28 వేలకు పడిపోయాయి. చేనేత పరిశ్రమ కూడా ప్రస్తుతం సీజనల్ వ్యాపారంగా మారడంతో ఆ వృత్తిని నమ్ముకున్న నేతన్నలకు పూర్తిస్థాయి పనులు లేక మరో వృత్తి వైపు వెళ్లలేక నిర్వేదానికి గురయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. జిల్లాలో చేనేత రంగం పట్ల ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షమంది పైగా ఈ వృత్తినే నమ్ముకుని బతుకుతున్నప్పటికీ కాలానుగుణంగా ఆ పరిశ్రమలోచిన మార్పులు కారణంగా నేతన్నల ఆశలు ఆవిరైపోతున్నాయి. తద్వారా చేసేదేమీ లేక మరోరంగం వైపు కొందరు వెళుతుండగా ఇంకొందరు మాత్రం ఎప్పుడైనా పూర్వ వైభవం రాకపోతుందని ఎదురుచూసేవారు లేకపోలేదు. ఏది ఏమైనా చేనేత పరిశ్రమకు ప్రభుత్వం నుంచి ఆదరణ కరువు అవుతుండడంతో నాటినాటికీ పరిశ్రమకు గడ్డు పరిస్థితులు నెలకొంటున్నాయి.

### అమాంతం పెరిగిన ముడి సరుకుల ధరలు....

చేనేత పట్టుచీర కు సంబంధించి ముడి సరుకుల ధరలు ఆశాజనకంగా ఉన్నప్పుడే మాస్టర్స్ వీవర్స్ గాని నేతను గాని పట్టుచీర తయారీకి ఆసక్తిని కనబరుస్తుంటారు. ప్రస్తుత పరిస్థితుల్లో పట్టుచీరను తయారు చేయడం ద్వారా ఆ చీర క్వాలిటీని బట్టి రూ. 2000 నుంచి రూ. 5000 వరకు మాస్టర్స్ వీవర్స్ ఆదాయం పొందే పరిస్థితి ఉండేది. అయితే ముడి సరుకులైన వార్పు, సప్పురి, జరి పెరిగిపోతుండడం అదే కోవలో చీర ధర పెరగకపోవడం తో వచ్చే ఆదాయాన్ని పూర్తిగా కోల్పోయే పరిస్థితి వస్తోంది. ఇందువల్ల చీరలు తయారు చేసే కార్మికులకు ఎటువంటి ఇబ్బంది లేకపోయినా తయారు చేయించే మాస్టర్ వీవర్స్ కు పూర్తిగా ఆదాయం పడిపోవడం వల్లే కార్మికులకు పనులు కల్పించడానికి అనాసక్తితో చూపుతున్నారు. దీంతో చేనేత పరిశ్రమ ముందు నువ్వు వెనుక గొయ్యిలా మారింది.

### పనులు లేక కష్టాల్లో కార్మికులు....

చేనేత కార్మికులు మాస్టర్స్ వద్ద కూలీ కింద మగ్గం నేస్తూ జీవనం నెట్టుకొచ్చే పరిస్థితి ఉంది. వారు కావలసినంత పనులు కల్పిస్తే తప్ప కార్మికులకు చేతినిండా పనులు ఉండవు. పట్టుచీరకు గిరాకీతోపాటు ఆ పట్టు చీర వల్ల ఆదాయం ఉంటేనే మాస్టర్స్ వివర్స్ చీర తయారీకి ఉత్సాహం చూపుతుంటారు. అయితే ముడి సరుకుల ధరల్లో విపరీతంగా పెరగడం వాటి పెరుగుదలకు అడ్డుకట్ట వేయడంలో ప్రభుత్వాలు ఉదాసీన వైఖరి అవలంబిస్తుండడంతో ఆదాయం లేక మాస్టర్స్ వీవర్స్ పట్టుచీర తయారీకి అనాసక్తత చూపే పరిస్థితి నేడు నెలకొంది. దీంతో కార్మికులకు పనులు లేక వారు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు. ఒకవేళ పనులు కల్పించిన కూలీ డబ్బులు ఇవ్వడంలో తీవ్ర జాప్యం కనబరుస్తున్నారని కార్మికులు లబోదిబోమంటున్నారు.

### సబ్సిడీలు అందక పోవడమేనా?.....

చేనేత పరిశ్రమను ప్రోత్సహించడంలో భాగంగా గతంలో ప్రభుత్వాలు పట్టుచీరకు అవసరమయ్యే ముడి సరుకులు సబ్సిడీ రూపంలో అందించే పరిస్థితి ఉండేది. నేషనల్ హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ ద్వారా ప్రతి కార్మికులకు మార్పు సప్పురి కింద రూ. 2 వేల వరకు సబ్సిడీ అందేది. వీటికి తోడు ఆదరణ పథకం కింద పనిముట్ల తో పాటు రుణాలు కూడా అందించడం ద్వారా కొంతమేర కార్మికులకు ఉపశమనం కలిగేది. గత ప్రభుత్వంలో సబ్సిడీలకు మంగళం పాడడంతో చేనేత పరిశ్రమ మనుగడ మరింత దిగజారిపోయింది. ప్రస్తుత ప్రభుత్వం అయినా పరిశ్రమను ఆదుకోకపోతుందా అన్న ఆశతో కార్మికులు ఎదురుచూస్తున్నారు.

### ప్రభుత్వం ఆదుకోకపోతే పరిశ్రమ నిర్వీర్యమే.... వెంకట్ నారాయణ చేనేత కార్మిక సంఘం నాయకులు

చేనేత పరిశ్రమ పరిస్థితి ముందు నువ్వు వెనుక గొయ్యిలా మారింది. పాలకుల మాటలకు వారి చేతలకు పొంతన లేకుండా పోతుంది. ఎన్నికల సమయంలో నేతన్నలు అక్కున చేర్చుకుంటూ తర్వాత కార్మికులను తొక్కేస్తున్నారు. కార్మిక చట్టాన్ని అతిక్రమించి పవర్ లూమ్స్ పై విచ్చలవిడిగా పట్టుచీరలు తయారుచేసి భారీగా ఉత్పత్తులు చేస్తుంటే నేతన్న నేసిన చీరకు ఎక్కడ విలువ ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పటికైనా ఎన్డీఏ ప్రభుత్వమైనా పరిశ్రమపై కరుణ కటాక్షాలు చూపించి సబ్సిడీలు రుణాలు అందించడం ద్వారా పరిశ్రమకు పూర్వవైభవం తీసుకొస్తే పరిశ్రమపై ఆధారపడి జీవించే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని సంఘం నాయకులు వెంకటనారాయణ పేర్కొన్నారు.



# నక్కలపల్లి గ్రామంలో ట్యాంకర్లతో నీళ్లు సరఫరా

**శ్రీ రామిరెడ్డి నీరు రాకపోవడంతో ఇబ్బందులు - సర్పంచ్ రామిరెడ్డి**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో గత 20 రోజులుగా శ్రీ రామిరెడ్డి త్రాగునీరు రాకపోవడంతో నక్కలపల్లి గ్రామంలో నీటి సమస్య ఏర్పడిందని పంచాయతీ నీరు ఉన్న గ్రామానికి సరిపడక పోవడంతో సర్పంచ్ రామిరెడ్డి సొంత నిధులతో మూడు ట్యాంకర్ల నీటిని కాలనీలో బుధవారం సరఫరా చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. నీటి సమస్య మీద ఈ ఓ ఆర్ డి నాగేశ్వరరావు వివరణ అడగగా గత 20 రోజుల నుంచి శ్రీరామిరెడ్డి త్రాగనీరు రావడం లేదని అంతేగాక బూదివర్తి నుంచి వస్తున్న నీటి సరఫరా రావడం లేదని పైపు లైన్ లో సమస్య ఏర్పడిందని అందువలన నక్కలపల్లి గ్రామానికి నీటి కొరత ఏర్పడిందని పైప్ లైన్ పనులకు ఏర్పాట్లు చేయడం జరిగిందని త్వరలోనే పూర్తి చేయించి గ్రామానికి నీటిని సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పై వ్యాసరచన పోటీలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు బుధవారం "ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు" అభివృద్ధి, బలోపేతం అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించినారు. ఈ పోటీలలో మొదటి బహుమతి అను శ్రీ (8వ తరగతి), రెండవ బహుమతి డి మేఘనా బాయి (9వ తరగతి) మూడవ బహుమతి సి రూప(8వ తరగతి) అమ్మాయిలు బహుమతులను గెలుపొందడం జరిగినది. ఈ బహుమతులను ఎంఈఓ హరికృష్ణ, ప్రధానోపా ధ్యాయులు వెంకటప్రసాద్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని స్వర్ణ లతా ఇంగ్లీష్ టీచర్, ఇమామ్ సాబ్ సోషల్ టీచర్ ఆధ్వర్యంలో వ్యాస రచన పరీక్షలు నిర్వహించడం జరిగినది. వ్యాసరచన పోటీలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులు త్వరలో అనంతపురం లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొంటారని ఉపాధ్యాయులు తెలిపారు.

# తాడిపత్రిలో బెదిరింపుల కలకలం

## - వైయస్సార్సీపి నేత బూతు పురాణం - చోద్యం చూస్తున్న పోలీసులు

అనంతపురం మేజర్ న్యూస్ : తాడిపత్రి నియోజకవర్గం నిత్యం కక్షలు కార్పణ్యాలతో అనేక హింసాత్మక ఘటనలకు గత ప్రభుత్వ హయాంలో కేంద్ర బిందువుగా మారింది. అదే తీరును ప్రస్తుత కూటమి ప్రభుత్వంలోనూ కొనసాగింపు చర్యలకు పాల్పడే దిశగా ప్రస్తుత పోలీసులు వ్యవహరిస్తున్న తీరుతో తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో భాగంగా ఆలూరు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజగోపాల్ రెడ్డి తలారి రాము అనే వ్యక్తికి ఫోన్ ద్వారా పరుష పదజాలంతో బూతు పురాణాన్ని ఎత్తుకొని ఇష్టమొచ్చినట్లు మాట్లాడిన ఆడియో ప్రస్తుతం చెక్కర్లు కొడుతోంది. ఈ నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అతనిని మంగళవారం రిమాండ్ ఖైదీగా తీసుకువెళ్లి బుధవారం బెయిల్ పై బయటికి వచ్చిన అనంతరం అతను బహిరంగంగా వ్యక్తులను బెదిరించే తీరు పట్ల సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇలాంటి దౌర్భాగ్యమైన పరిస్థితికి కారకులు ఎవరు అంటూ ప్రశ్నిస్తున్నారు. పోలీసుల అదుపులో ఉండాల్సిన అతనికి బెయిల్ అందించి బయటికి పంపడం ద్వారా అతను బాహ్య ప్రపంచంలో సామాజిక స్పృహను కోల్పోయి ఒక వ్యక్తిపై అత్యంత పరుష పదజాలంతో బెదిరింపులకు పాల్పడుతున్న వైనంపై సామాన్య ప్రజలు తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఏకంగా అతని పై విచక్షణ రహితంగా దాడి చేస్తానని బెదిరించడంపై పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాం లో వ్యవహరించిన తీరునే కొనసాగిస్తూ మరోసారి దాడులకు పాల్పడే దిశగా వ్యవహరిస్తున్న అంశం ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. పోలీసుల అదుపులో ఉండాల్సిన నిందితుడు ఏకంగా జీవిత ఖైదు అనుభవించ వలసిన అతను ఏకంగా ఇలా బాహ్య ప్రపంచంలోకి వచ్చి తన పద్ధతిలో ఎలాంటి మార్పు లేకుండా బయటకు రావడమే ఆలస్యం దాల్లులకు ఎగబడే దిశగా వ్యవహరిస్తున్న తీరు సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. ఇలాంటి అంశంలో పోలీసుల వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వైయస్సార్సీపీ కనుసన్నలలోనే ఇంకా వ్యవహారం నడుస్తోందా అంటూ ప్రస్తుత రాజకీయ పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఇలాంటి పద్ధతిని మార్చే వారే కరువయ్యారా అంటూ అడుగుతున్నారు. ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందని అంటున్నారు.

### 24 గంటలు గడవక ముందే బెయిల్... కోర్ట్ కానిస్టేబుల్ లాలూచీ..?

ఆలూరు గ్రామానికి చెందిన రాజగోపాల్ రెడ్డి ఓ సాధారణ ముద్దాయి కాదు. జీవిత ఖైదు అనుభవించి, దాదాపు 8 కేసులలో ఇతను ముద్దాయిగా ఉన్నాడు. అలాంటి అతనిపై ఫిర్యాదు చేస్తే 24 గంటల్లోనే ఆయనకు బెయిల్ ఎలా వచ్చిందని ఫిర్యాదు దారుడు తలారి రాము వాపోయాడు. తాడిపత్రి రూరల్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇద్దరు లాలూచీ పడడం వల్లే ఇలా జరిగిందని తలారి రాము ఆరోపించాడు. రిమాండ్ ఫైల్లో పాత కేసులు చేర్చకుండా మంగళవారం బెయిల్ కోసం దరఖాస్తు చేయగా 24 గంటలు కూడా గడవక ముందే బుధవారం బెయిల్ ఎలా వచ్చిందని ప్రశ్నించారు. వైసిపి వాసనలు పోలీస్ శాఖలో ఇంకా పోలేదని రాజగోపాల్ రెడ్డి వ్యవహారం మరోసారి స్పష్టం చేసిందన్నారు. తనను దుర్భాష లాడడమే కాకుండా దాడులు చేస్తానని బెదిరించిన రాజగోపాల్ రెడ్డి విషయంలో పోలీసులు వ్యవహ రించిన తీరు పట్ల తను టిడిపి అధిష్టానంతో పాటు హోమ్ శాఖ దృష్టికి తీసుకెళ్తానని తలారి రాము చెప్పాడు. వైసిపి నాయకులకు పోలీసులు వత్తాసు పలుకుతున్నంతకాలం సామాన్య ప్రజలకు న్యాయం జరగదన్నారు.

# ఆర్డిటి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం..

పామిడి మేజర్ న్యూస్ : పిఎండి కాలనీ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను బుధవారం రూరల్ డవలప్ మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పామిడి ఏరియా టీమ్ లీడర్ సావిత్రి ఆదేశాలతో సి ఓ వరలక్ష్మి సారధ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఓ వరలక్ష్మి మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వలాభంను అవలంభించి ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే సమాజంలో గౌరవంతో పాటు తన కుటుంబం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. కాలనీలోని మహిళలంతా ఉదయం నుంచి ఆర్డిటి పాఠశాల వద్దకు చేరుకొని ఆట,పాటలతో, పండుగ వలే సహబంతి బోజనాలు విందులతో సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో సిబిటి లు నాగ శేఖర్, ప్రియాంక, పాఠశాల కమిటీ మెంబర్లు, కాలనీలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**DHARMAVARAM MUNICIPALITY**
**IFB Tender Notice No.521 & 515/ General Funds/2024-25/E1.**

'e' procurement Tender Notice No.521 & 515 / General Funds/2024-25/E1 under General Funds 2024-25 Wih value of work Rs. 6.50 Lakhs to Rs. 12.20 Lakhs Details of name of work, Tender document, Eligibility Criteria, Bid Submissions & Price bid opening date and EMD details etc., may be seen on 'e' procurement website-https:// tender.apeprocurement.gov.in.

**Commissioner,**
**Dharmavaram Municipality.**

## వేడుకగా శ్రీ గురు సిద్ధావధూతల రథోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని నింబగల్లు గ్రామంలో వెలసిన శ్రీ గురు సిద్ధావధూతల రథోత్సవం బుధవారం అశేష భక్తజన సందోహం నడుమ కనుల పండువగా సాగింది. గ్రామ ప్రజలు, భక్తాదుల సమక్షంలో ఏడవ పీఠాధిపతులు శ్రీ గురు సిద్ధప్ప స్వామి స్వామికి విశేష పూజలు చేశారు. అంతకమునుపు ఉదయాన్నే శ్రీ భగలాముఖి అమ్మవారికి భక్తిశ్రద్ధలతో విశేష అర్చనలు, విశిష్ట పూజలు ఆచరించారు. తదుపరి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీ గురు సిద్ధావధూతల స్వామి, శ్రీభగలాముఖి అమ్మవారి ఉత్సవ మూర్తులను మహా రథం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. తదనంతరం ఉత్సవమూర్తులను రథం లో కొలువు దీర్చి గ్రామ పురవీధుల వెంబడి శివాలయం వరకు లాగారు. తిరిగి మహా రథాన్ని మఠం వరుకు లాగి యధా స్థానానికి చేర్చారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు, భక్తాదుల సమక్షంలో రాత్రి 7.30 నిమిషములకు కోలాహలంగా లంకా దహనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పెద్ద ఎత్తు భక్తాదులు పాల్గొన్నారు.

## శ్రీమద్ హిమవత్ కేదార జగద్గురువులకు ఘన స్వాగతం




కనేకల్లు, మేజర్ న్యూస్ : వీరశైవ లింగాయతులకు గురువులలో ఒకరైనటువంటి శ్రీ1008వ జగద్గురు శ్రీ భీమ శంకర లింగ స్వాములవారు బుధవారం కనేకల్ పట్టణంకు విచ్చేశారు. వీరిని కనేకల్ క్రాస్ వద్ద స్వాముల వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి కనేక ల్ వరకు బైక్ ర్యాలీ ద్వారా వీరశైవ లింగాయతులు అందరూ సాధనంగా ఆహ్వానం పలికారు. శ్రీ కేదార్ జగద్గురువులు శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉమాదేవి అమ్మ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సభలో గురువు వీరశైవ లింగాయతులకు తమ ధర్మ సందేశాన్ని వినిపించారు. తమ ధర్మాన్ని తమ కర్తవ్యాన్ని వీరశైవ లింగాయ తులు అందరూ కూడా కలిసి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ మృత్యుంజయ శాస్త్రి, శ్రీ విశ్వనాథ స్వామి, తిప్పే స్వామి, వేలూరి మరియప్ప, శరభన గౌడ, మరియు మండల వీరశైవులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం వైయస్ జగన్‌ను కలిసిన మాజీ మంత్రి శైలజానాథ్



శింగనమల,మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ సీపీ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజా నాథ్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతపురం జిల్లాలో తాజాగా నెలకొన్న రాజకీయాల పై వారు చర్చించినట్లు తెలుస్తోంది.ఈ కార్యక్ర మంలో అనంతపురం జిల్లా వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి పాల్గొనడం జరిగింది.

## ఆహారం నాణ్యతగా ఉండాలి..

### అన్నా క్యాంటీన్ తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ



తాడిపత్రి మేజర్ న్యూస్ : పట్టణంలోని గాంధీ నగర్ లో ఉన్న అన్నా క్యాంటీన్ మున్సిపల్ సబ్బి శివరామకృష్ణ బుధవారం తనిఖీ చేశారు. ప్రభుత్వం తక్కువ ధరకు పేదవాడు కడుపు నింపేందుకు ప్రతిష్టాత్మంగా చేపట్టిన అన్నా క్యాంటీన్ లో ప్రజలకు నాణ్యతతో కూడిన ఆహారం అందించాలన్నారు. ఉదయం స్వయానా ఆయన అల్పాహారం తిని ఆహార నాణ్యతను పరిశీలించారు. క్యాంటీన్ కు అల్పాహారం కోసం వచ్చిన వారితో మాట్లాడి ఆహార నాణ్యత ఎలా ఉంది అని అడిగి తెలుసుకు న్నారు. ప్రజలు ఆహార నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అన్నా క్యాంటీన్ నిర్వహకులకు పారిశుధ్యం పై పలు సూచనలు సూచించారు.

**డ్రైన్ క్లీనింగ్, కార్మికుల విధులు తనిఖీ :** పట్టణంలోని పలుచోట్ల డ్రైన్ క్లీన్ ను మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ దగ్గరుండి పర్యవేక్షించారు. అలాగే చుట్టుప క్కల ప్రజలకు ప్లాస్టిక్ వ్యర్థాలను డ్రైన్లో వేయడం, చుట్టు పరిసరాల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకూడదని సూచించారు.

## గప్ చుప్‌గా నిధుల మేత

### సొమ్ము ఒకరిది సోకు మరొకరిది

### అధ్వాన్నంగా మారిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారం

### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సొమ్ము ఒకరిది సోకు మరొకరిది అనే తీరుగా వ్యవహారం మారింది. అసలు వ్యవహారంలో పూర్తిస్థాయిలో సంతకాలు చేయాల్సిన అధికారి అటు ముందు ఇటు వెనక గొయ్యి లాగా మారిన పరిస్థితి నేపథ్యంలో తన పరిస్థితి ఏంటని ప్రశ్నించుకుంటున్నాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కనీసం మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాల్సిన ఉన్నతాధికారులే కరువయ్యారు. ఇటీవల జిల్లా ఉన్నతాధికారి తన ప్రత్యేక నిధుల లో భాగంగా భారీ మొత్తంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిధులను కేటాయించారని పెద్ద ఎత్తున దుమారం రేగింది. అయితే వీటిలో అధిక శాతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వివిధ అంశాలను ఆధారంగా చేసుకుని ఆసుపత్రికి వచ్చే రోగులకు సకల సౌకర్యాలు కల్పించాల్సిన ఉన్నతాధికారులు ప్రత్యేకమైన అవసరాల కోసం వాటిని దుర్వినియోగం చేస్తున్నారని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని కొందరు ఉద్యోగులు వైద్యులు తీవ్రస్థాయిలో మండిపడు తున్నారు. వీటికి సంబంధించి కనీసం ఎలాంటి అవసరం లేకపోయినా తమ కార్యాలయాలలో ప్రత్యేకమైన వసతులను కల్పించేందుకు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తూ ఇస్తారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

వీటిలో భాగంగా ఎలాంటి అవసరం లేకపోయినా ప్రత్యేకమైన క్యాబిన్లను ఏర్పాటు చేసుకుంటూ తమ ఇస్తా రీతిలో వ్యవహరిస్తున్నారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆయా విభాగాలలో కనీసం రోగులకు ఉపయోగపడే వీల్ చైర్లు, స్ట్రెచ్చెర్లు లేక




రోగులు తీవ్ర అవస్థలు పడుతున్న చూస్తూ గుడ్డి వారిలాగా వ్యవహరిస్తున్న ఉన్నతాధికారుల దౌర్భాగ్యమైన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటేనే పేదలకు ఒక ఆలయంగా భావించాల్సిన తరుణంలో ఇక్కడి ఉన్నతాధికారులు తమ కార్యాలయంలో అవసరం లేని ప్రత్యేకమైన వసతుల కల్పన కోసం దౌర్భాగ్యమైన పరిస్థితులను చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ఇది ఇలా ఉంటే ప్రస్తుతం చేస్తున్న పనులకు సంబంధించి బిల్లులపై సంతకాలు ఒకరు మొత్తం మేనేజ్మెంట్ మరొకరు చేస్తున్న నేపథ్యంలో ఏదైనా అవకతవకలు జరిగితే ప్రస్తుతం ఇరుక్కునేది ఎవరు అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఎలాంటి అర్హత లేకపోయినా కేవలం సంతకాల కోసం ఓ అధికారిని నియమించారని తీవ్రమైన విమర్శలు వెళ్ళు వెతుకుతున్నాయి. దీంతో ప్రస్తుతం ఆయన చేసే అనేక అంశాలలో తాను ఇరుక్కుంటానేమోనని అభద్రతతో వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల కోసం ప్రత్యేకంగా కనీసం మలమూత్ర విసర్జన చేసేందుకు కూడా అవకాశం లేని దుర్భరమైన దౌర్భాగ్యమైన పరిస్థితి ఉంటే ఒక్కటంటే ఒక్కటి మలమూత్ర విసర్జనశాలను కూడా ఏర్పాటు చేయని పరిస్థితి నెలకొంది. అదే విధంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సిబ్బందికి తమ వ్యక్తిగత పనుల కోసం ప్రత్యేకమైన గదిలేక ఆయా వార్డులలోనే వారు తమ వ్యక్తిగత పనులను చేసుకోవాల్సిన అత్యంత దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొని ఉంటే వాటిని నెరవేర్చకుండా కేవలం తమ స్వార్థం కోసం ఇలాంటి పనులు చేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకుని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభ్యున్నతికి తోడ్పడాలని కోరుతున్నారు.

- అతడి వలలో చిక్కుకుని ఎందరో సబ్ రిజిస్ట్రార్లు విలవిల
- పెండింగ్ నెంబర్లు, స్టాంప్ సేల్, జీరో ఎయిట్ రిజిస్ట్రేషన్ లో భారీగా అక్రమాలు
- ఇది జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను శాసిస్తున్న ఓ అపరిచితుడి బాగోతం

**ఆయన ఎవరో తెలియదు. ఆ ప్రభుత్వ శాఖకు ఆయనకు సంబంధం లేదు. వక్ర ఆలోచనతో సిస్టం మెకానిక్ గా చొరబడి మొత్తం జిల్లాలోని ఆ శాఖనే శాసిస్తున్నాడు. అనంతపురం జిల్లాలోని పలువురు సబ్ రిజిస్ట్రార్ల లొసుగులను తెలుసుకొని, వారి వ్యసనాలను స్కాన్ చేసి మరి వలలో వేసుకుంటున్నాడు.**

## రిజిస్ట్రేషన్ శాఖలో.. అపరిచిత భూమానందం!!




ఆ శాఖలో కీలకంగా డబ్బులు వచ్చే పెండింగ్ నెంబర్లు, స్టాంప్ సేల్, ఆ..యా రిజిస్ట్రేషన్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లతో మార్గం సుగమం చేయడం. స్టాంప్స్ కు డిమాండ్ ఉన్నట్టుగా సృష్టించి అస్మదీయులకు విరివిగా అమ్మకాలు చేసుకోవడంలో ఆయనకు ఆయనే సాటి. ఈయనకు అడ్డు చెప్పేవారు ఎవరూ లేకపోవడంతో జిల్లా వ్యాప్తంగా ఎక్కడికి కావాలంటే అక్కడికి వెళుతూ చేయాల్సిన ఆ వక్ర పనులన్నీ ఆ సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో చక్కబెడుతున్నాడని తెలిసింది.

### ఎవరు ఆయన ఏంటి ఆ కథ..ఆ వివరాలను ఒకసారి పరిశీలిస్తే ..!!

ఆయన పేరు భూమానందం అంట. అనంతపురం రామ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ను కేంద్రంగా చేసుకొని రిజిస్ట్రేషన్ కు సంబంధించిన పెండింగ్ నెంబర్లు, అక్రమ, తకరారు, డబల్ రిజిస్ట్రేషన్‌లను సబ్ రిజిస్ట్రార్ లతో చేయిస్తానని భారీగా డబ్బులు వసూలు చేస్తున్నాడట, రిజిస్ట్రేషన్ కూడా చేస్తున్నాడట. ఇదే కాదు రిజిస్ట్రేషన్ కి సంబంధించిన స్టాంప్స్ క్రయ విక్రయాల్లో కూడా ఇతనిదే పెద్ద చేయి అని విశ్వసనీయ సమాచారం. ఈ రిజిస్ట్రేషన్ శాఖ ని ఆధారంగా చేసుకుని భారీగా అక్రమ ఆస్తులను కూడా సంపాదించాడని తెలిసింది. ఇతను ఎన్నో కంకర మిషన్లకు బినామీ అని 'మేజర్ న్యూస్' కు అందిన సమాచారం.

### ఆ పనులు చేసి ఎందరో సబ్ రిజిస్టర్లు విలవిలా

ఇతగాడి మాయలో వలలో పడి చేయకూడని కొన్ని పనులు చేసి జిల్లాలోని పలువురు సబ్ రిజిస్టర్లు విలవిలలాడుతున్నారనీ తెలిసింది. ఈయన కారణంగా ఇటీవల ఒక సబ్ రిజిస్టర్ ఏసీబీ అధికారులకు దొరకగా మరో వ్యక్తి ఇన్చార్జ్ సబ్ రిజిస్టర్ మైనారిటీ ఏకంగా ఉద్యోగం పోయేంత పని అయిపోయింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఇతగాడి మొత్తం బాగోతాలను , సంపాదించిన అక్రమాస్తులను, బలైపోయినా ఆ సబ్ రిజిస్ట్రార్ల వివరాలను 'మేజర్ న్యూస్' మరో కథనంలో వివరించే ప్రయత్నం చేస్తుంది.

**అనంతపురం, మేజర్ న్యూస్ నెట్వర్క్**

# రాతిదూలం లాగుడు పోటీల్లో గెలిచిన ఎడ్ల యజమానులకు నగదు బహుమతుల ప్రదానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఆత్మకూరు మండలం సనప మాధవ రాజుల స్వామి పరుష సందర్భంగా పరిటాల సునీతమ్మ ఆదేశాలతో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాతి దూలం లాగుడు పోటీలలో విజేతలుగా నిలిచిన ఎడ్ల యజమానులకు బుధవారం నగదు బహుమతులను టిడిపి సీనియర్ నాయకులు బాలాజీ, సనప, రంగంపేట టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ పోటీలలో మొదటి బహుమతిగా రూ. 50,000, రెండవ బహుమతిగా రూ. 40,000 మూడవ బహుమతిగా రూ. 30,000 నాల్గవ బహుమతిగా రూ. 20,000 ఐదవ బహుమతిగా రూ. 10,000 రూపాయలను ప్రకటించి గెలుపొందిన విజేతలకు రైతులకు బహుమతులను అందజేశారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న పౌరాణిక నాటకానికి ట్రస్ట్ తరఫున రూ. 50,000 నాయకులకు అందజేశారు. బాలాజీ మాట్లాడుతూ అన్ని రంగాలను ప్రోత్సహిస్తూ గ్రామాల అభివృద్ధి , పల్లెల సంస్కృతి సాంప్రదాయాలను మరచిపోకుండా రైతులను గ్రామీణ ప్రాంతాల వారిని ప్రోత్సహిస్తూ పరిటాల రవీంద్ర ట్రస్ట్ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు, టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మామిడి, చింత, కొబ్బరి పంట దగ్ధం

## - ప్రభుత్వమే ఆదుకోవాలి రైతు తలారి నారాయణప్ప



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గౌడనహళ్లి గ్రామంలో బుధవారం గుర్తుతెలియని వ్యక్తులు అగ్గిరాజేయడంతో గ్రామానికి చెందిన తలారి నారాయణప్ప కు చెందిన మామిడి, కొబ్బరి, చింత చెట్లు పూర్తిగా కాలిపోయాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 20 చింత చెట్లు 20 మామిడి చెట్లు 20 కొబ్బరి చెట్లు కాలి పోవడంతో దాదాపు 50 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లందని రైతు తలారి నారాయణప్ప తెలిపారు. పెంచిన పచ్చని చెట్లు కళ్ళముందే కాలిపోతుంటే రైతు ఆవేదన వర్ణనాతీతం. ప్రమాదవశాత్తు జరిగిన ఈ ప్రమాదంలో నష్టపోయిన రైతు నారాయణ ప్పను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రజలు తెలిపారు.

# నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



రామగిరి మేజర్ న్యూస్: మంత్రి నారా లోకేష్ ను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ బుధవారం తాడేపల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాప్తాడు నియోజకర్గానికి సంబంధించి పలు సమస్యల గురించి నారా లోకేష్ తో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చర్చించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : స్థానిక మునిసిపాలిటీ పరిధిలోని 12వ వార్డు మోడల్ కాలనీ 2 నందు ఆ వార్డు కౌన్సిలర్ రహమత్ బి చొరవతో శానిటేషన్ పనులు చేయడం జరిగినది. ఈ సందర్భంగా రహమాత్ బీ మాట్లాడుతూ మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె దగ్గరుండి వార్డ్ లో మొదటిరోజు జరుగుతున్న స్పెషల్ శానిటేషన్ పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కొరకు జెసిబి యంత్రం ట్రాక్టర్లను కేటాయించి వార్డు అభివృద్ధికి కృషిచేసిన మున్సిపల్ ఎన్డీఏ చైర్ పర్సన్ డిఈ రమేష్ కు, కమిషనర్ సంగం శ్రీనివాసులుకు మరియు శానిటేషన్ సిబ్బందికి, పారిశుద్ధ కార్మికులకు, సిబ్బందికి వార్డు ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీ రమేష్, రమేష్ బాబు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్పీ వి. రత్నకు సన్మానం



కదిరి, మేజర్ న్యూస్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం కదిరి పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో కదిరి పోలీసువారు నిర్వహించిన కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి. రత్న హాజరయ్యారు. సందర్భంగా కదిరి పట్టణ అధ్యక్షులు పీట్ల రామక్రిష్ణ ఆధ్వర్యంలో పుష్పగుచ్చం, దుశ్శలువాతో జిల్లా ఎస్పీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సామల కేశవరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ సమీవుల్ల , ప్రధానకార్యర్శి హరీష్ బాబు, మహిళా నాయకురాలు కృష్ణవేనమ్మ , కదిరి పట్టణ ఉపాధ్య క్షురాలు పఠాన్ రీహాన, ఓబీసీ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు రమణ , శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ వేధింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## - సువర్ణ ఆర్డీఓ పుట్టపర్తి




పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కనిపించని గూగుల్ ని నమ్ముకోవడమా ప్రత్యేక్షంగా కనిపించే గురువుని నమ్ముకోవడమా అనేది ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులు తెలుసుకోవలసిన అవసరం ఎంతో ఉందని చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్, జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ సమితి , సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజీ సంయుక్తంగా నిర్వహించిన సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం సందర్భంగా కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన సువర్ణ ఆర్డీఓ , విజయశాంతి అసిస్టెంట్ డైరెక్టర్ ల్యాండ్ అండ్ సర్వే తెలియచేశారు.ఫలానా ప్రాంతంలో వేధింపులు చేస్తున్నారని తెలిస్తే పోలీసులకు పిర్యాదు చేస్తాం లేదా అటువైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకుంటాం అయితే డిజిటల్ థ్రేట్ కు సైబర్ పోకిరీలకు ప్రాంతం, పరిధి అంటూ ఉండవు.స్వభావ సిద్దంగానే మహిళలు బాహ్య ప్రపంచంలో అనేక జాగ్రత్తలు తీసుకుంటారు. తొందరగా అపరిచిత వ్యక్తులతో మాట్లాడరు. నమ్మకం కలిగే వరకు అభిరుచులు పంచుకోవడం మాట అటుంచి కనీసం తమ పేరు కూడా చెప్పరు. ఆన్లైన్ ప్రపంచంలో జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన విపరీత పరిణామాలకు కారణం అవుతున్నాయనీ, ఇంటర్నెట్ ద్వారా విద్యార్థులు జ్ఞాన సంపదకు ఎదుగుదలకు మాత్రమే ఉపయోగించుకోవాలి తప్ప వేరే వాటి పట్ల ఆసక్తి కనపరచి భవిష్యత్తు పాడుచేసుకోకూడదని,సోసియల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని సమావేశంలో హాజరైన విద్యార్థిని విద్యార్థులకు తెలియచేశారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ఇంటర్నెట్ జ్ఞానాన్ని పెంపుదల కొరకు ఉపయోగించుకుని ఎంతో ఉన్నత స్థాయికి వెళ్లిన వారు ఉన్నారని అదే ఇంటర్నెట్ ద్వారా జ్ఞాన బోధనకు కాకుండా వేరే వ్యాపకాలు అయిన సోసియల్ మీడియా పట్ల ఆకర్షితులై అయినట్లు అయితే అజ్ఞానాన్ని కలిగి ఎటు తేల్చుకోలేక విగతాజీవులుగా మిగిలిపోయే పరిస్థితి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ సమితి అధికారి మహేష్ చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త కొండప్ప యన్ యస్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఖాదర్ , ఫ్యాకల్టీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూమికి... పచ్చాని రంగేసినట్లు...

# కనువిందు చేస్తున్న "హైవే"

## -పచ్చని చెట్ల నుండి రంగురంగుల పూలతో...

## -పులకరిస్తున్న జాతీయ రహదారి - వేసవిలోనూ బాధ్యత మరువని సంరక్షకులు





ధర్మవరం మేజర్ న్యూస్: భూమికి పచ్చాని రంగేసినట్లు.... అనే శ్రీరాములయ్య సినిమాలోని పాట ఆ ప్రాంతానికి వెళితే కచ్చితంగా గుర్తుకొస్తుంది. పచ్చని మొక్కలకు పూసిన పూలు గాలికి వెరజిల్లుతుంటే ఆ తాకిడి నాట్య మయూరిని తలపిస్తోంది. ఎందరో ప్రయాణికులను ఆకర్షిస్తూ వారి చూపులను కట్టిపడేస్తోంది. అదే బత్తలపల్లి నుంచి ముదిగుబ్బ వైపు వెళ్లే 42వ జాతీయ రహదారి. దాదాపు రూ. 270 కోట్లతో 33 కిలోమీటర్ల మేర 4 లైన్ రోడ్డు విస్తరణ చేపట్టారు. ఈ హైవే మధ్యలో వివిధ రకాల పూల మొక్కలు నూతనంగా ఏర్పాటు చేశారు. ఈ మొక్కలు ప్రస్తుతం ఓ మోస్తరు ఎత్తు పెరిగి వివిధ రకాల పూలతో పచ్చని తోరణాల్లాగా ప్రయాణికులకు దర్శనమిస్తున్నాయి. పచ్చదనంలోనే పూలు వికసించి వాహనాల ద్వారా వెళ్లే ప్రయాణికులను కాలిబాట ద్వారా వెళ్లే వారిని సైతం ఎంతో ఆకర్షిస్తున్నాయి. ఈ పూల మొక్కలను చూసిన ప్రయాణికులు తన్మయత్నం చెందే పరిస్థితి 42 వ జాతీయ రదారి వెంట నిత్యం చోటు చేసుకుంటోంది.

**వేసవిలోనూ బాధ్యత మరువని సంరక్షకులు...**

వేసవి సమీపించి ఎండలు వేడెక్కుతున్న ఆ మొక్కల సంరక్షణ బాధ్యతను మాత్రం మరువకపోవడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేసే పరిస్థితి అక్కడ నెలకొంది. సంరక్షకులు నిత్యం ట్యాంకుల ద్వారా మొక్కలకు నీటిని విడుదల చేయడం ద్వారా మొక్కలు వేపుగా పెరిగి ఆ పచ్చదనంలోని రంగురంగుల పూలు ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి. 42వ జాతీయ రహదారి (హైవే) ప్రయాణికులను కనువిందు చేస్తున్న అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. రాబోవు రెండు లేదా మూడు నెలలు ఎండ వేడిమి పెరిగే అవకాశం ఉన్నందున మొక్కలకు ఇదే కోవలో నీటిని అందించి పచ్చని చెట్లతో కళకళలాడేలా చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.




# ఏకగ్రీవంగా సిజి ప్రాజెక్ట్ మత్స్య శాఖ సొసైటీ అధ్యక్షుడు నాగరాజు ఎన్నిక

తనకల్లు, మేజర్ న్యూస్ :మండలంలోని ముండ్లవారిపల్లి పంచాయతీ సిజి ప్రాజెక్ట్ మత్స్య శాఖ సొసైటీ సంఘ సభ్యులు బుధవారం నాడు నాగరాజు ను ఏకగ్రీవంగా అధ్యక్షుడు గా ఎన్నుకోవడం జరిగింది. మత్స్య శాఖ సొసైటీ సంఘం అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ మత్స్య శాఖ సభ్యులందరికీ నిస్వార్థంతో అందరి ఆదరణతో నా యొక్క బాధ్యతలు వస్తే శాఖ సభ్యులందరికీ న్యాయం చేస్తానని తెలిపారు. అలాగే కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు ఈ పదవి కాలం ఎటు వంటి లోటు బాటులు లేకుం డా సంఘాన్ని నడుపు తానని ఎమ్మెల్యే మాట ను నిలబెడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



మత్స్యశాఖ ఏడిఓ చంద్రశేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శంకర, మత్స్యశాఖ ఉపాధ్యక్షుడు గోపాల్ నాయక్, సెక్రటరీ శీన నాయక్, డైరెక్టర్లు మునిస్వామి నాయక్, పల్లి కిష్టప్ప, సీతారాం నాయక్, వెంకటరమప్ప, ఎన్జీవో రమణ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు హక్కులు, చట్టాలపై అవగాహన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా వారోత్సవాలలో భాగంగా గోరంట్ల మండలం మందలపల్లిలోని హై స్కూల్ నందు ఐసీడీఎస్ సిడిపిఒ రాజేశ్వరి ఆధ్వర్యంలో బాలికలకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నాం. ఆ రోజు మహిళల హక్కులను, సమాజంలో వారి పాత్రను గుర్తు చేసుకొంటాము. మహిళలు సమాజ నిర్మాణం లో కీలక పాత్ర పోషిస్తున్నారు. తల్లిగా, భార్యగా కూతురిగా, సోదరిగా మాత్రమే కాకుండా అన్ని రంగాలలో నాయకత్వం వహిస్తూ సమాజ అభివృద్ధికి తమదైన ముద్ర వేస్తున్నారు. వారి సహనం, ఓర్పు ప్రేమ పట్టుదల అందరికీ ఆదర్శం. మహిళా సాధికారత కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రభుత్వం ఈ సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారమంతా పండుగలా జరపాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా బుధవారం ఈ సమావేశం నిర్వహించి కిశోర బాలికలకు బాలికల హక్కులు, బాల్యవివాహ నిరోధక చట్టం, ఫోక్సో చట్టం గురించి వివరించారు. ఈ వయసులో బాలికలు ఎదుర్కొనే సమస్యలపై చర్చించారు. ఈ వయసు లో అమ్మాయిలు ఒక లక్ష్యం పెట్టుకొని, ఆ లక్ష్య సాధనకు నిరంతరం బాగా చదువు కోవాలని, వేరే విషయాల పట్ల ఆకర్షితులు కాకుండా ఉన్నత విద్య చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్యం పైన శ్రద్ధ తీసుకొవాలని, రోజూ యోగా, వ్యాయామం వంటి వాటిని దినచర్యలో భాగంగా చేసుకొని మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశ్వర్థ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల నందు బాలికలకు ఇలాంటి సమావేశాలు పెట్టి బాలికలకు మంచి విషయాలు తెలియజేయడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి, ఎం ఎల్ హెచ్ పి దుర్గా దేవి, బాలికలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..



**రామగిరి మేజర్ న్యూస్:** మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగా ల్లో రాణించాలని ఐసిడిఎస్ సూప ర్వైజర్ గంగాభవాని పేర్కొన్నారు. బుధ వారం మండల కేంద్రంలో మహిళా దినోత్సవంలో భాగంగా అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లతో కలిసి ర్యాలీని నిర్వహించారు. బాల్యవివాహాలను అరి కట్టాలి అనే నినాదాలతో ర్యాలీని కొనసాగించారు. మహిళల విలువను తెలియజేస్తూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ టీచర్లు, హెల్త్ సిబ్బంది ,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోండి..

**రామగిరి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ కాలేజీలో నిరుద్యోగ యువతకు ఉచితంగా శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు కిల్ కాలేజ్ మేనేజర్ నాగేంద్ర తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఏదైనా డిగ్రీ బీటెక్ డిప్లొమా ఇంటర్ మరియు ఐటిఐ చదువుకున్న నిరుద్యోగులు 18 సంవత్సరాల నుంచి 25 సంవత్సరాల లోపు ఉన్నవారు అర్హులని, ఆసక్తిగల నిరుద్యోగులు ఈనెల 5వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ ఉచిత శిక్షణలో 5జి నెట్వర్క్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ ఎమ్మెస్ ఆఫీస్ హోటల్ మేనేజ్మెంట్ స్పోకెన్ ఇంగ్లీష్ తదితర కోర్సులను నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణతో పాటు భోజనం వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికెట్ తో పాటు ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించనున్నట్లు స్కిల్ కాలేజ్ మేనేజర్ నాగేంద్ర తెలిపారు. ఆసక్తి ఉన్న యువతీ యువకులు రామగిరి లోని స్కిల్ డెవలప్మెంట్ కాలేజీ ను సంప్రదించాలని తెలిపారు
.

## ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

**- ప్రిన్సిపాల్ సురేష్ బాబు**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ధర్మవరం నందు స్కిల్ హబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ జె.వి సురేష్ బాబు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి బి హరి కృష్ణ తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందులో ఈ నెల 10వ తేదీ నుండి ఇంజనీరింగ్ టెక్నికల్ సపోర్ట్ కోర్సును ప్రారం భించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు ఇంటర్ పాస్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఆసక్తి కలిగిన యువతీ యువకులు నమోదు చేసుకోవలసిందిగా తెలిపారు. తదుపరి వివరాలకు 9182288465 నంబర్లకు లేదా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యందు నేరుగా సంప్రదించాలని తెలిపారు. శిక్షణ అనంతరం వీరికి ఉద్యోగం అవకాశం కల్పించడం జరుగుతుందని తెలియచేశారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలిపారు.

# ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ కేటాయింపులు

**- ఎన్డీఏ కూటమి నాయకులు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర చరిత్రలో గతంలో ఎప్పుడూ లేనంత విధంగా బిసి సంక్షేమానికి బడ్జెట్ కేటాయించడం పట్ల ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ పెనుకొండ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు (శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, ఎన్డీఏ కూటమి నాయకులు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం అమలకు బడ్జెట్లో రూ.9400 కోట్లు కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం మే నుంచి ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందుతుంది. అదేవిధంగా సూపర్ 6 హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం కోసం రూ.947కోట్లు బడ్జెట్లో కేటాయించడం జరిగింది. బీసీ ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల స్కాలర్ షిప్ల కోసం 3377 కోట్లు కేటాయించడం జరిగింది. మహిళలకు ఈనెల 8వ తారీకు నుంచి మహిళా దినోత్సవం సందర్భంగా ఒక లక్ష మందికి కుట్టు శిక్షణ కేంద్రాల్లో 90 రోజులపాటు ఉచితంగా టైలరింగ్ శిక్షణ ప్రారంభించి, కుట్టు మిషన్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది. పెనుకొండలో మన మంత్రి సవితమ్మ గత 600 రోజుల నుంచి అన్న క్యాంటీన్ నిర్వహించడం జరుగుతుందనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, నరేంద్ర, కురబ నంజుండ, జనసేన శ్రీదేవి, చెంద్రాయుడు సోము, రాజేంద్ర,అంద్రూస్, గోపి, మంజునాథ్, సాయి రమేష్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలకతీతంగా విద్యాబోధన అందించాలి

**- రూరల్ సిఐ శివగంగాధర్ రెడ్డి**



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు కులమ తాలకతీతంగా విద్యాబోధన అందించాలని రూరల్ సీఐ శివ గంగాధర్ రెడ్డి అన్నారు. విద్యార్థుల సమస్యలపై మండల అధికారులు నాగరాజు, గోవిందా రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి, అర్బన్ ఎస్ఐ గౌస్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ శివగంగాధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను కొట్టడం, మందలించడం చేయరాదన్నారు. ఒకవేళ విద్యార్థుల సమస్య ఏర్పడితే వారి తల్లిదండ్రులను పిలిపించి వారి సమక్షంలో ఉపాధ్యాయులు సమస్యను వివరించాలన్నారు. అలాగే విద్యార్థులకు ఎలాంటి వివక్ష లేకుండా సమాన బోధన అందించాలని ఉపాధ్యాయులకు వివరించారు.

## సర్వే నంబర్ 27ను పరిశీలించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్

**కూడేరు మేజర్ న్యూస్ :**కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కదరకుంట గ్రామంలో సర్వేనంబర్ 27 లో దళితులకు, కురుబలకు మధ్య భూ వివాదం తారస్థాయికి చేరడంతో పంచాయతీ కాస్త ఉన్నత అధికారుల దృష్టికి వెళ్లడంతో భూ పరిష్కారానికై జిల్లాస్థాయి అదనపు విచారణ అధికారులను నియమించడంతో రెవెన్యూ శాఖ తరపున స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను నియమించడంతో బుధవారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ కదరకుంట గ్రామం లోనే సర్వేనంబర్ 27 ను మండల ఇన్చార్జ్ తహసిల్దార్ మహబూబ్ బాషా తో కలిసి భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి (వివాదాస్పద) భూమికి సంబంధించిన పూర్వపరాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, మండల ఇంచార్జ్ తాసిల్దార్ మహబూబ్ బాషా, సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళా దినోత్సవం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, నగరంలోని నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నాలుగవ పట్టణ సిఐ సాయినాథ్ నేతృత్వంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో ఈ నెల ఒకటవ తేదీ నుంచి 8వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం కోవూరు నగర్ లో ఉన్న విశ్వ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మహిళా సాధికారిక అంశాలపైపెయింటింగ్ పోటీలను నిర్వహించడమైనది.అందులో మొదటి రెండు మూడవ స్థానాలను కైవసం చేసుకున్న విద్యార్థినులకు ఫోర్త్ టౌన్ ఎస్ఐ .విజయ్ భాస్కర్ నాయుడు బహుమతి ప్రధానం చేయడమైనది. ఇదే కార్యక్రమం భాగంగా రేపు 06.03.2025 స్కూల్ విద్యార్థినులు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్ సందర్శించి, ఆపద సమయంలో మహిళా పోలీస్ హెల్ప్ డెస్క్ వారి యొక్క సహాయం ఏ విధంగా పొందవచ్చు, మరియు ఉమెన్ హెల్ప్ డెస్క్ వారికి ఏ విధంగా సహాయ పడుతుందో అనే విషయం గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది.07.03.2025 వ తేదీన స్కూళ్లలో, కాలేజీలలో మరియు సినిమా హాళ్లలో మహిళా సాధికార గురించి మహిళ ఉన్నతికి సంబంధించిన మోటివేషనల్ సినిమాలను ప్రదర్శించడం జరుగుతుంది. 08.03 2025 వ తేదీ ఉమెన్ సేఫ్టీ ర్యాలీ నీ జిల్లాలోని మహిళా సంరక్షణ శాఖ, పోలీస్ శాఖ, జిల్లాలోని అన్ని డిపార్ట్మెంట్ల ఉన్నత అధికారులతో నిర్వహించడం జరు గుతుంది.కావున పై తెలిపిన కార్యక్రమాలలో విద్యార్థినిలు మహిళలు పాల్గొని ఆ కార్యక్రమాలను జయప్రదం చేయవ లసిందిగా కోరుచున్నాము.

## హలో బిసి చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**హిందూపురం మేజర్ న్యూస్:** ఈనెల 12 ,13 వ తేదీ లలో హలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర ఓబిసి అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూదేశంలో 70 కోట్ల పైగా బి.సి జనాభా కలిగి ఉన్నామని,ఎస్సీ, ఎస్టీ సోదరులకు కలిగివున్న కుల దూషణ చట్టాలు మా బీసీ కులాల ప్రజలకు కల్పించే రూపకల్పన చేయాలనీ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు., ఢిల్లీ నందు మార్చ్ 12,13 తేదీన బీసీ మేధావుల సదస్సు మొదలగు కార్యక్రమాలు ఆంధ్ర భవన్, అంబేద్కర్ ఆడిటోరియం నందు నిర్వహిస్తున్నాము. ఈ కార్యక్రమాల గోడ పత్రికలను హిందూపురం నందు ఆవిష్కరణ చేశారు .ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు కె. వి చలపతి ,కె. రామచంద్ర ,పార్వతమ్మ, పద్మక్క ,కే .రామకృష్ణప్ప ,టి. గంగాధరప్ప ,భాస్కర్, నాగభూషణ, రామలింగప్ప, కగ్గల్లప్ప ,ఉల్లలప్ప తదితర నాయకులు పాల్గొన్నారు.



## సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్ బాల్ టోర్నమెంటుకు మంగళకర విద్యార్థి.



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి, మంగళ కర డిగ్రీ కళాశాలలో బి.కాం. ద్వితీయ సంవత్సరం . చదువుచున్న శ్రీనాథ్ తమిళ నాడు, రాష్ట్రంలోని సేలంలోని పెరియార్ యూనివర్శిటీలో 25.02.2025 వతేది నుండి 02.03.2025 వరకు జరిగిన సౌత్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ హ్యాండ్ బాల్ టోర్న మెంటులో యస్ కే యూనివర్శిటి జట్టు తరపున పాల్గొన్నారు . ఈ సందర్భంగా మంగళకర విద్యా సంస్థల మేనేజింగ్ ట్రస్టీ శ్రీ సురేష్ కుమార్ ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ శ్రీమతి ఆర్యప్రకాష్ ఏ ఓ జయ చంద్రారెడ్డి, మంగళకర ,డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు , అధ్యాప బృందం, పిడి శ్రీని వాసులు విద్యార్థిని అభినందించారు.

## పంట పొలాలు పరిశీలన



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని మర్రి కొమ్మ దిన్నే,గౌకన పల్లి గ్రామాల్లో సాగు చేసే పుచ్చకాయ, కర్బూజ, టమోటా, మామిడి పంటలు బుధవారం మండల ఉద్యాన అధికారి ప్రతాప్ రెడ్డి, వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు రమణారెడ్డి, కె.పి అంజనప్ప నాయుడు సాగుచేసిన పుచ్చ కాయ పొలాన్ని పరిశీలించిన మీదట పంటలకు తగు మోతాదులో ఎరువులు, నీటి వసతిని కల్పించాలని చెప్పడం జరిగింది. అదే విధంగా సూక్ష్మ పోషకాలు లోపాలు నివారించడానికి ఫార్ములా-4 5 గ్రాములు, బోరాన్ 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు విశిష్ట సంఖ్య నమోదు త్వరితగతిన చేసుకో వాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు కేంద్ర సిబ్బంది ప్రత్యూష, రైతులు పాల్గొన్నారు.

## సునీల్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ సమన్వయకర్త



తలుపుల, మేజర్ న్యూస్: మండలం లోని కుర్లి పంచాయతీ సిద్దుగూరుపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సునీల్ కుమార్ గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి ఎస్ మక్బూల్ హమ్మద్ కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అన్ని విధాలుగా మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్ డిపి ఫయాజ్ అహ్మద్, ఎంపీటీసీ కృష్ణప్ప, నారాయణ, మస్తాన్, రమణ, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్క్ ఫ్రం హోంపై ఇంటింటా సర్వే



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వివిధ కార్పొరేట్ సంస్థలలో విధులు నిర్వహిస్తూ ఇంటి నుంచి పనిచేస్తున్న వారి వివరాలు ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ఇంటింటా తిరిగి వివరాలు సేకరించి గత మూడు రోజులుగా ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. వివిధ కార్పొరేట్ సంస్థలు తమ ఉద్యోగులను ఇంటి నుండి పనిచేయడానికి వివిధ కారణాల రీత్యా అనుమతివ్వడం జరుగుతోంది. అలా ఇంటి నుంచి విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులుగా గుర్తించి వారికి ప్రభుత్వం తరపున సౌకర్యాలు , వారికి అవసరమైన సాంకేతిక సహాయం అందించడానికి, ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న వారి కోసం ప్రత్యేక భవనాలు నిర్మించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. ప్రతి గ్రామం, పట్టణంలో ఎందరు ఉద్యోగులు ఇంటి నుండి విధులు నిర్వహిస్తున్నారో తెలుసుకుని, వారి వివరాలను ఆన్లైన్లో నమోదు చేయడం చేపట్టారు.

## బాధ్యతలు స్వీకరించిన గజ్జల శ్రీనివాస్ రెడ్డి



నల్లమాడ, మేజర్ న్యూస్ : పదోన్నతి పొందిన గజ్జల శ్రీనివాస్ రెడ్డి బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఆజాద్ అధ్యక్షతన టీడీపీ నాయకులు సన్మా నించి శుభాకాంక్షలు తెలియజేశారు. విధులలో పారదర్శకంగా పనిచేయాలని నాయకులు సూచించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, పులగంపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, చిన్నపరెడ్డి, కే. మంజునాథ్ రెడ్డి రామప్ప,నరసింహులు, పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలి




కదిరి, మేజర్ న్యూస్ : పట్టణ సమీపంలోని గట్ల వద్ద ఉన్న టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, రాంభూపాల్ డిమాండ్ చేశారు. బుధవారం అసంపూర్తిగా ఆగిపోయిన టిడ్కో ఇళ్ల నిర్మాణాలను సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల పథకాన్ని గత తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో పేదలకు ఇళ్ల కేటాయిస్తామని టిడ్కో నిర్మాణాలను ఆపేసిం దన్నారు. ఇప్పుడు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 8 నెలలు పూర్తి అవుతున్న టిడ్కో ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేల కోట్ల రూపాయలు పెట్టి నిర్మించిన టీడ్కో ఇళ్ల ప్రాంతాల్లో కంపచెట్లు పేరుకుపోయి అడవిని తలపిస్తున్నా యన్నారు. ఇళ్లు అప్పగించకుండానే ఇంటి మీద అప్పు చెల్లించాలని, బ్యాంకులు లబ్ధిదారుల వెంట పడుతున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జంగాలపల్లి పెద్దన్న ,లక్ష్మీనారాయణ, జి.ఎల్. నరసింహులుతో పాటు నాయకులు జగన్, ముస్తాక్, బాబ్జాన్, రామ్మోహన్, బాబా, నరసింహయ్య, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

# గోరవనహల్లి చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

### - పట్టించుకోని అధికారులు



పరిగి మేజర్ న్యూస్: ఇక్కడ కనిపిస్తున్న ట్రాక్టర్లు జెసిబి గోరవనహల్లి చెరువులో మట్టిని తరలించడానికి ఉపయోగిస్తున్నారు అక్రమట్టి తరలించడానికి ప్రత్యేకమైన మట్టిరోడ్డు కూడా ఏర్పాటు చేసుకున్నారు. అక్రమ మట్టి తరలించటం వెలిసింది పరిగిలో అయితే, దాన్ని గర్భగుడి గోరవనహల్లి చెరువు. ఏకంగా 10 ట్రాక్టర్లు జెసిబిలు పెట్టి మూడు రోజుల నుంచి రాత్రి పగలు అనే తేడా లేకుండా వీరు కన్ను పడిన ప్రతిచోట తరలిస్తూ బ్యాంక్ అకౌంట్ నెంబర్లలా అక్రమటి తరలిస్తూ డబ్బుగా మార్చుకుంటున్నారు మీరు ఏదో ఒక పార్టీకి చెందిన నాయకుల దగ్గర ఉంటున్న రంగుల నాయకులుగా చలామణి అవుతూన్నారు వీళ్ళ గురించి ప్రజలకు నూటికి నూరు శాతం ముమ్మాటికి తెలిసిన వాస్తవాలు. అక్రమంగా సంపాదించాలని వాళ్లలో రూపంలేని రాక్షసి ప్రవేశించి పరిగి గౌరవనహల్లి చెరువులో మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు అక్రమ మట్టి తరలించే గ్యాంగ్ ఇటుక బట్టిల యజమానులు ఎప్పుడో ఒకప్పుడు తలలు పండిన మేధావులు కావడంతో విచ్చలవిడిగా ఈ దారి వెతుక్కున్నట్లు విశ్వసనీయ సమాచారం .పరిగి మండల వ్యాప్తంగా ఉన్న ఇటుక బట్టీల దగ్గర మట్టి కొండల్ల రోజు రోజుకి పెరిగిపోతుంది ఆ మట్టికి పర్మిషన్లు ఉండవు వాళ్ల దగ్గరికి వెళ్లి ప్రశ్నించే అధికారులు అసలుకే కరువు. గత ప్రభుత్వ హయాంలో చెరువులు, కాలువలు, ఏవీ విడిచిపెట్టకుండా ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమ తవ్వకాలు జరిపేవారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వీటి తవ్వకాలు ఆగిపోతాయని అంతా భావించారు. అందుకు విరుద్ధంగా యథేచ్ఛగా మట్టిని తరలిస్తూన్నారు. గ్రామంలో అక్రమటి తరలిస్తున్న వారిపై ప్రేక్షక పాత్ర వహిస్తున్న అధికారుల పైన అభ్యంతరం వ్యక్తం చేస్తున్న గౌరవనహల్లి గ్రామస్తులు..

## రామ్మోహన్ రావు సేవలు చిరస్మరణీయం



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : నేషనల్ మజ్దూర్ యూనిటీ వ్యవస్థాపక అధ్యక్షులు రామ్మోహనరావు సేవలు చిరస్మ రణీయమని మరణీ యమని ఎన్ఎంయూ రాష్ట్ర నాయకులు మోకా హరి మోహన్ పేర్కొన్నారు. ఆయన 15 వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణం లోని వారి కార్యాలయంలో చిత్రపటం ఏర్పాటు చేసి నివాళు లర్పించారు. ఆర్టీసీలోని కార్మికులకు సంక్షేమం తో పాటు పదవీ విరమణ బెనిఫిట్స్ ద్వారా ప్రతి ఉద్యోగికి నేడు మొత్తాలు అందు తున్నాయా అంటే ఆయన ఘనతగా వివరించారు. నివాళులర్పిం చిన వారిలో డిపో కార్యదర్శి బైరిశెట్టి, భాస్కర, మాజీ ఉద్యోగులు భాష, పాపన్న ,గంగాదేవి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తను పరామర్శించిన వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపిక

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : వైసిపి నాయకురాలు, 12వ వార్డు ఇంచార్జ్ సహేరా బాను వారి సోదరుడి కుమారుడు, వైసిపి కార్యకర్త షేక్ మహమ్మద్ సాద్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయంను హిందూపురం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త అభ్యర్ధి టీ ఎన్ దీపికమ్మ తెలుసుకొని వెంటనే వారి నివాసానికి వెళ్ళి సాద్ ను పరామర్శించి, అతడి ఆరోగ్య బాగోగులను గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల కన్వీనర్ సంతేబిదునూరు రాము, వార్డు ఇన్చార్జిలు షబ్బీర్, అయూబ్ బైగ్, ఆసిఫ్ ఖాన్, నాయకులు శ్రీరాములు, షేక్ బాబాజాన్, ఇనాయతుల్లా, ఇర్ఫాన్, ఆసిఫ్ పాల్గొన్నారు.



## వైయస్ జగన్‌ని కలిసిన యువ నాయకుడు దాసరి వెంకట రమణ

### - ఆలూరు సాంబశివారెడ్డికి ప్రత్యేక కృతజతలు



శింగనమల,మేజర్ న్యూస్ : వైయస్సార్ సీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని అనంతపురం జిల్లా వైసిపి నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు శింగనమల మండలం నాగులగుడ్డం గ్రామానికి చెందిన వైసిపి యువ నాయకులు దాసరి వెంకట రమణ తెలియజేశారు. ఈ సందర్భంగా దాసరి వెంకట రమణ మాట్లాడుతూ తన జీవిత కాలంలో వైసిపి అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసి సెల్ఫీ ఫోటో దిగాలనే కోరిక వుండేదని అది ఈరోజు తీరిందని తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తనకు ఇంతటి అవకాశం కల్పించిన ఆలూరు సాంబశివారెడ్డి అన్నకు ప్రత్యేక కృతజతలు తెలిపారు.

## పశుగ్రాసానికి నిప్పు

పామిడి . మేజర్ న్యూస్ : పి. కొత్తపల్లి గ్రామంలో ఎం .హరినాద్ రెడ్డి అనే రైతుకు చెందిన వరిగడ్డి వామి (పశుగ్రాసం)కి గుర్తుతెలియని దుండగులు నిప్పు అంటించడంతో. అగ్నికి ఆహుతై బూడిదైంది. దీని విలువ దాదాపు 50 వేల రూపాయలు పైబడి ఉంటుందని. ఆ గ్రామస్తులు పేర్కొంటున్నారు. రైతు హరినాథ్ రెడ్డి కుటుంబము పశు వులను ఎలా బతికించుకోవాలని కుటుంబ సభ్యులు బాధపడుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదని గ్రామస్తులందరూ ఆగ్రహం వ్యక్తపరుస్తున్నారు. దీనిపై పోలీసులు ప్రత్యేక నిఘా బృందంచే విచారణ జరిపి దుండగుల ను వెలుగులోనికి తీసుకొని రావాలని రైతులందరూ కోరుతున్నారు.



# రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

**– జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**



లేపాక్షి, మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ లేపాక్షి మండల పర్యటనలో భాగంగా ఆయా గ్రామాల్లో పర్యటించారు. మొదట కొండూరు గ్రామంలో సర్వే నెంబర్ 207-1 సి నందిని పొలం, ఈడిగ వెంకట రమణప్ప రైతుల రాగి పంట పొలాన్ని ఈ క్రాప్ బుకింగ్ లో సూపర్ చెక్ లో భాగంగా సందర్శించారు. అలాగే లేపాక్షి గ్రామ పొలం సర్వే నెంబర్ 1996 నందు ఆదినారాయణ రెడ్డి అనే రైతు యొక్క మొక్కజొన్న పంట సందర్శించి రైతుతో ఈ క్రాప్ బుకింగ్ విధానం పంట దిగుబడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం లేపాక్షి తహసీల్దార్ కార్యాలయం నందు సందర్శించి కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఆపై తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది విఆర్వో లతో మీటింగ్ నిర్వహించారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్ర మాలైనా హౌసింగ్ ఫర్ ఆల్, అవుట్ సైడ్ రెగ్యులేషన్ పొజిషన్ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ తదితర అంశాల గురించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం మైనంపల్లి రెవె న్యూ గ్రామంలో సందర్శించి అక్కడ రి సర్వే వివరాలు, రీ సర్వేలో వచ్చిన సమస్యలు గ్రౌండ్ వాల్యుయేషన్ వివరములను మండల సర్వేయర్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో ఈ సర్వేలో వచ్చిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభు త్వం నిర్దేశించిన విధానాన్ని అనుసరించి రి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ సౌజన్య లక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ కుమార్ స్వామిరెడ్డి, ఎంపీ డిఓ నరసింహ మూర్తి, వ్యవసాయ శాఖ అధికారులు ఏడి అల్తాఫ్ ఖాన్, మండల ఏవో శ్రీలత, గ్రామ సర్వేయర్లు, ఆర్ఎ స్కే సిబ్బంది, సురేష్ రెడ్డి, తిరుమలేష్, పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

## నాగాభరణం వాహనంపై
# దర్శనమిచ్చిన చంద్రమౌళీశ్వరుడు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలో ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠంలో వెలసిన గవి మఠ స్థిత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు బుధవారం నాగాభరణం వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు విరూపాక్షయ్య వేకువ జామునే గవి మఠంలో వెలసిన గవి సిద్దేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం, పంచామృ తాభిషేకం, తదుప రి విశేష పూజలు జరిపారు. ఉత్సవాలను పురస్కరించుకొని గవి మఠం పీఠాధిపతులు చెన్న బసవ రాజేంద్ర స్వాముల ఆదేశాల మేరకు సహాయ కమిషనర్, మేనేజర్ రాణి పర్యవేక్షణలో ఉత్తరాధికారి కరి బసవ రాజేంద్ర స్వాములు ఆధ్వర్యంలో రాత్రి చంద్ర మౌళీశ్వర స్వామి ఉత్సవ మూర్తిని సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి ఉత్సవమూర్తిని ప్రదర్శనగా తీసుకెళ్లి నాగాభరణం వాహనంపై కొలువుదీర్చారు. తదుపరి బాణసంచా పేల్చుతూ ఉత్సవ మూర్తిని ఎదురు బసవన్న గుడి వరకు ఊరేగించారు. తదనంతరం స్వామిని తిరిగి గవి మఠం ప్రాంగణానికి చేర్చా రు. వాహనోత్సవములో గవి గజలక్ష్మి ( ఏనుగు ) ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం ప్రతినిధులు పాటిల్ నిరంజన్ గౌడ్, మోపిడి చంద్ర, ఆమిద్యాల యోగేష్, చీకలగురికి బొజ్జప్ప, గౌరీ మటన్ సిబ్బంది గోపాలకృష్ణ, నారాయ ణస్వామి, రఘు, వెంకటేశులు, కరిబసి, చంద్రయ్య స్వామి, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# వైఎస్ జగన్‌కు పవన్ స్ట్రోక్..

**– అందుకే మతిభ్రమించి మాట్లాడుతున్నారు...**

**– జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టీసీ వరుణ్**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి గత ఎన్నికల్లో పవన్ స్ట్రోక్ తగలడంతో ఆయన మతిభ్రమించి మాట్లాడుతున్నారని జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టి సి వరుణ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్ల వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలు వైసిపి ప్రతిపక్ష హెూదా ఇవ్వనప్పటికీ.. అలా ఇచ్చేందుకు శాసనసభ చట్టం అంగీకరించదన్న విషయం తెలిసినప్పటికీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గగ్గోలు పెడుతున్నారని మండిపడ్డారు. ఆయన తల కింద తపస్సు చేసిన ఈసారే కాదు రానున్న ఎన్నికల్లో కూడా ఆయనకు ప్రతిపక్ష హెూదా దక్కదన్నారు. ఆవిర్భావ సభ అనంతరం పూర్తిస్థాయి దృష్టి పార్టీపై పెడతానని పవన్ కళ్యాణ్ చెప్పడంతో ఎక్కడ వైసిపి ఖాళీ అయిపోతుందో అన్న భయం తోనే జగన్మోహన్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని, మరోసారి ఇలాంటి చిల్లర వ్యాఖ్యలు చేస్తే జన సైనికుల ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని వరుణ్ హెచ్చరించారు.

# జగన్ రెడ్డి లెవెన్ రెడ్డి అయినా బుద్ధి రాలే..!

**– ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై జగన్ రెడ్డి వ్యాఖ్యలు హేయం...**

**– జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అధికార వైసీపీని చావు దెబ్బ కొట్టి, జగన్ రెడ్డిని లెవెన్ రెడ్డిని చేసినా వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు హేయమైనవని మండిపడ్డారు. రాజకీయ అస్థిరత్వాన్ని కాపాడుకునేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి పడరాని పాట్లు పడుతున్నారని, అందుకే ఆకసును వెళ్లగక్కేందుకే జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతమైతే ప్రజాగ్రహానికి గురికావాల్సి వస్తుందని పత్తి చంద్రశేఖర్ హెచ్చరించారు.

# రీసర్వే నాణ్యతగా చేపట్టాలి..

**– జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: రీసర్వే నాణ్యతగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం బుక్కరాయసముద్రం మండలంలోని రెడ్డిపల్లి గ్రామం వద్ద రీసర్వేలో భాగంగా చేపడుతున్న గ్రౌండ్ టు థింగ్ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వేలో భాగంగా ముందస్తుగా రైతులకు నోటీసులు ఇవ్వాలని, రోజువారీగా లక్ష్యాన్ని ప్రణాళిక ప్రకారం చేపట్టాలన్నారు. నాణ్యతగా రీసర్వే చేపట్టడం అత్యంత ముఖ్యమైనదన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అనంతపురం రూరల్ మండలంలోని తాటిచెర్ల గ్రామం వద్ద రీసర్వే చేసిన అనంతరం చేపట్టిన వ్యాలిడేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్వే ఏడి రూప్ల నాయక్, తహసీల్దార్ మోహన్ కుమార్, పుణ్యవతి, రిసర్వే డిప్యూటీ తాసిల్దార్ మారుతి ప్రసాద్, మండల సర్వేయర్ బండి రఘునాథ్, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# బీటీపీ భూసేకరణకు కేటాయింపులు పెంచండి..

**– అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ విజ్ఞప్తి**



రాయదుర్గం, మేజర్ న్యూస్: హంద్రీ నీవా పథకానికి చేసిన బడ్జెట్ కెటాయింపుల్లో జీడిపల్లి నుండి కృష్ణాజలాలను బీటీపీకి తరలించేందుకు కాలవ పనుల కోసం భూకెటాయింపులకు నిధులు పెంచాలని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో హంద్రీ నీవాపై ఆయన అనుబంధ ప్రశ్నల్లో మాట్లాడుతూ జీడిపల్లి, బీటీ ప్రాజెక్టు పనులు వేగవంతం అయ్యేలా బడ్జెట్లో సవరణలో చేయాలని ఆయన కోరారు. హంద్రీ నీవా పనులకు బడ్జెట్లో రూ.2,300 కోట్ల కెటాయింపులతో ప్రాజెక్టు భవిష్యత్తుపై ప్రజల్లో విశ్వాసం కలిగినట్లు అయిందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ మొదటి దశలో అంతర్భాగంగా చేపడుతున్న జీడీపల్లి భైరవాని తిప్ప ప్రాజెక్టు భూసేకరణకు రూ.60 కోట్లు సరిపోదని అభిప్రాయపడ్డారు. బడ్జెట్ పెంచుతూ పునర్విభజన చేయాలని కోరారు. ఈ మేరకు ఆదేశాలు ఇవ్వాలని సంబంధిత మంత్రికి కాలవ విజ్ఞప్తి చేశారు. జీడిపల్లి–భైరవాని తిప్ప, జీడిపల్లి –పేరూరు ప్రాజెక్టుల ను ప్రాధాన్యత క్రమంలో ఈ ఏడాదిలోనే పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ం. తరతరాల కరువుకు శాశ్వత చిరునామాగా చెప్పుకునే రాయలసీమకు మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీఆర్ ఇచ్చిన గొప్ప వరంగా హంద్రీనీవా ప్రాజెక్టును అభివర్ణించారు. సీమ సాగునీటి రంగానికి వెన్నెముకగా చెప్పుకునే ఈ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తిచేసి అన్ని చెరువులు నింపాలని కోరారు. అప్పుడే సీమ శాశ్వత కరువు నివారణ సాధ్యమన్నారు. ముఖ్యంగా రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా మార్చాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం పూర్తి స్థాయిలో నెరవేరుతుందన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలు చెల్లించాలి

**-ఎపియస్టీఎ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ కుమార్**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** మధ్యంతర భృతి ప్రకటించి ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి నరేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం స్థానిక వి.ఆర్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఎపియస్టీఎ పెనుకొండ మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు విజయకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి నరేష్ కుమార్ మాట్లాడుతూ 12వ పీఆర్సీ కమిటీ ఆలస్యమవుతున్నందు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే ముప్పై శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి పిఆర్సీ మరియు పెండింగ్ డిఎ బకాయిలు చెల్లించాలని అదేవిధంగా భవిష్యనిధి, ఎపిజిఎల్ఐ లోన్లు, సరండర్ లీవ్ మొత్తాలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు పేరుతో సమీప పాఠశాలలను విలీనం చేయడాన్ని, ప్రాథమికోన్నత పాఠశాలలను రద్దు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గ్రామీణ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి అందుబాటులో పాఠశాలలు వుండాలని అందుకే పాఠశాలల బలవంతపు విలీనాన్ని ఆపాలన్నారు. ఇటీవల ప్రకటించిన ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్టులో అనేక తప్పులున్నాయని వాటిని సరిచేయాలని సబ్జెక్టు వారీగా పదోన్నతుల సీనియారిటీ లిస్టులు ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు విజయకుమార్ నాయక్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యన్ విజయకుమార్, హెచ్.బాబు జిల్లా కౌన్సిలర్ డి.శ్రీనివాసులు, రాజేష్ నాయక్, వరప్రసాద్, శివరాజ్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ నాయకుడు రామకృష్ణ ప్రతి దాన్ని

# మంత్రికి ఆపాదించి మాట్లాడటం సరికాదు

**- సత్య సాయి జిల్లా అధ్యక్షులు జియం శేఖర్**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సిపిఐ నాయకులు రామకృష్ణ ప్రతి దాన్ని మంత్రికి ఆపాదించి మాట్లాడటం మంచిది కాదని, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని సత్య సాయి జిల్లా అధ్యక్షులు జియం శేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గం వర్గం ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ ఎన్నికల ముందు బీజేపీ లో చేరారు. సత్య కుమార్ యాదవ్ విజయం కోసం పని చేశారు. ఆయనలా పార్టీ లో చేరి మంత్రి విజయానికి కృషి చేసిన వాళ్ళు చాలా మంది ఉన్నారు. ఈ రోజు మంత్రి కారులో, మంత్రి వెంట తిరిగినంత మాత్రాన ఆయన వ్యవహారాలకు మంత్రికి ఏమీటి సంబంధం అని ప్రశ్నిస్తున్నాము. మంత్రి నియోజక వర్గానికి వస్తే ఆయన తో కలవటానికి, అలాగే వందలాది మంది ఆయన వెంట ఫాలో అవుతూవుంటారు. కొందరు ఆయన వాహనంలో ఎక్కి కూర్చుంటూ వుంటారు, ఎవరు వెంట వచ్చినా అందరినీ ఆప్యాయంగా పలకరించి, ఎవరు వెంట వస్తున్నా అందరితో కలిసి వెళ్ళటం ఆయనకు మొదట నుండి అలవాటు అంత మాత్రాన ప్రతి ది ఇలా మంత్రిని చేర్చి మాట్లాడటం చాలా తప్పు. ఇప్పుటికే చాలా మార్లు ఈ విషయం గా జిల్లా బీజేపీ కాని, అలాగే మంత్రి కూడా ఖండించటం జరిగింది. ఆదినారాయణది అన్యాయమని తెలితే పార్టీ వైపు నుండి తప్పకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం. ఎవరెవరో చేసే పనులన్నింటికి మంత్రికి ఆపాదించడం మంచిది కాదు. ఆదినారాయణది తప్పని తెలిస్తే అధికారులు తీసుకునే ఏ చర్యకు పార్టీ కానీ, మంత్రి కానీ మద్దతు ఇవ్వటం ఉండదు అని తెలుపుతున్నాము. ఇప్పటికైనా విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని తెలియచేస్తున్నాము. మీరు జాతీయ పార్టీ నాయకులు మంత్రి సత్యకుమార్ యాదవ్ గురించి మీకు తెలియదా, అయినా స్వయంగా ఆయనే పత్రికా ప్రకటన ద్వారా ఖండించినా ఇంకా ఆయన పేరు పెట్టి మాట్లాడటం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నాము. పేదలకు అన్యాయం జరిగితే ఎంత వరకు అయినా పోరాడే మనస్తత్వం కలిగిన వ్యక్తి, పేదల పక్షాన నిలబడే వ్యక్తి మంత్రి సత్య కుమార్ యాదవ్. మరొక్కసారి చెబుతున్నాము ఇందులో మంత్రికి కానీ పార్టీ కు గాని ఎటువంటి సంబంధం లేదు. అది ఆయన వ్యక్తిగత విషయం ఇందులో ఎవరు జోక్యం చేసుకోరు, ఉండదు అని తెలియచేస్తున్నాము. దయచేసి ఇక ఇటువంటి వ్యాఖ్యలు, విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు.

### గుండె జబ్బులపై అవగాహన ఉంటే

# మన ఆత్మీయులను కాపాడుకునే అవకాశం ఉంది

**- డాక్టర్ బషీర్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గుండె జబ్బుల అవగాహన ఉంటే మన ఆత్మీయులను కాపాడుకునే అవకాశం ఉందని స్పందన ఆస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్ తెలిపారు. ఈ సందర్భంగా గుండెపోటు నివారణ చర్యలపై పలు విషయాలను వారు తెలియజేశారు. ప్రజల్లో గుండె ఆరోగ్యం పట్ల అవగాహన గుండె జబ్బుల నివారణ పట్ల చైతన్యం కల్పించాల్సిన అవసరం అందరిమీద ఉందని తెలిపారు. మానవ శరీరంలో గుండె అతి ముఖ్యమైన భాగం అని, అన్ని వయసుల్లో మరణాలకు గుండె పనితీరు ప్రధాన కారణం అవుతోందని తెలిపారు. దాదాపు సంవత్సరములో 18.6 మిలియన్ల మరణాలకు గుండె జబ్బులే కారణమని స్పష్టం కావడం జరిగిందని తెలిపారు. గుండెకు ఐదు రకాల జబ్బులు ఉన్నాయని, శరీర అవయవాలకు గుండె నుండి రక్త ప్రసరణ జరిగే నాళాలకు కూడా జబ్బులు ఉన్నాయని తెలిపారు. గుండెపోటు లో గుండెకు రక్తం సరఫరా తగ్గినప్పుడు, పనిచేసేటప్పుడు చాతిలో నొప్పి వచ్చినప్పుడు, విశ్రాంతి సమయంలో తగ్గిపోతుంది అని తెలిపారు. గుండె కండరాలకు రక్తం సరఫరా మూసుకుపోయి కండరాలు దెబ్బతిన్నప్పుడే గుండెపోటు రావడం, విపరీతమైన చాతినొప్పి, గందరగోళంగా అనిపించడం, చెమటలు పట్టడం, ఎడమచేతివైపు దవడలో నొప్పి, ఆయాసము, స్పృహ కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్కసారి గుండె కొట్టుకునే తీరులో కూడా మార్పులు రావడం జరుగుతాయని తెలిపారు. శరీరానికి వ్యాయామం తప్పనిసరి అని తెలిపారు. ఈ గుండె పోటులకు సమస్యను బట్టి ఒక్కో వయసులో ఆయా జబ్బులకు శాస్త్ర చికిత్స నిర్వహించడం, కృత్రిమ కవటాలను అమర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ఎంత త్వరగా గుండెపోటును గుర్తించగలిగితే తగిన వైద్యున్ని ఆ సందర్భంలోనే సంప్రదించిన ఎడల అంతా మంచి ఫలితాలు కూడా ఉండే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. గుండె కండరాల జబ్బుల వల్ల గుండె-శరీర భాగాలకు గుండె రక్తాన్ని సరఫరా చేయలేక పోవడం వలన గుండె ఆగిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. గుండెకు వచ్చే జబ్బులు కారణాలు ఏవైనా, లక్షణాలు దాదాపు ఒకేలా ఉంటాయని తెలిపారు. వైద్యులు సూచించిన మందులు తోపాటు వ్యాయామం, చికిత్సలను క్రమం తప్పకుండా పాటిస్తూ, నిర్ణీత సమయాలలో వైద్యులను తప్పక సంప్రదించడం ద్వారా ఆరోగ్యాన్ని మరింత మెరుగు పరుచుకోవచ్చునని తెలిపారు. ధూమపానం, మద్యపానం వంటి ప్రమాదకరమైన అలవాట్లకు దూరంగా ఉండాలని, ఊబకాయం రాకుండా జాగ్రత్తపడి, బిపి, షుగర్ లాంటి జబ్బులను కఠినంగా నియంత్రించుకోవడం ద్వారా గుండె జబ్బుల దుష్ఫలితాలను దూరం చేసుకునే అవకాశం కలదని తెలిపారు. ఈ గుండె పోటులు రాకుండా ఉండాలి అంటే ప్రేమించే కుటుంబ సభ్యుల కోసం, మీ మీద ఆధారపడిన వారి కోసం తప్పక ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు

### విద్యా సంవత్సరం ముగియకనే

# పాఠశాలలు చేస్తున్న అడ్మిషన్లను అడ్డుకోండి

**- ఏఐఎస్బి, ఏఐఎస్ఓ, ఏఐఎస్బి నాయకులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో విద్యా సంవత్సరం పూర్తి కాకముందే ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి పలు పాఠశాలల్లో అడ్మిషన్లు ప్రారంభం కావడంతో పాటు పెద్దపెద్ద ఫ్లెక్సీలతో పట్టణ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య, ఏఐఎస్ఓ రాష్ట్ర నాయకులు నిరంజన్, ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు జగదీష్ మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటికే పలు పాఠశాలల యాజమాన్యం కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు స్పష్టం చేశారు. అసలే కరువు జిల్లా అయినప్పటికీ, ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేద మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులే ఉన్నందున మోసపోయే ప్రమాదం ఉందని వారు తెలిపారు. కాబట్టి తక్షణమే పట్టణ ప్రాంతాలలో ఏర్పాటు చేసినటువంటి ఫ్లెక్సీలను తొలగిస్తూ అక్రమ అడ్మిషన్లు కు పాల్పడుతున్న ప్రైవేటు విద్యా సమస్యలపై వేలు వెంటనే చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఓ జిల్లా కార్యదర్శి నవీన్, ఏఐఎస్బి నాయకులు భరత్, కిషోర్, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతిలో మంత్రులను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**-నడిమి వంక, మరువ ప్రొటెక్షన్ వాల్ కి నిధులివ్వండి**

**-జలనవరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కు దగ్గుపాటి విజ్ఞప్తి**

**- బీసీ హాస్టల్స్ లో నూతన భవనాలు, మెస్, కాస్మోటిక్ చార్జీల అంశంపై మంత్రి**

**-సవితను మంత్రి సవితను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**-ఎమ్మెల్యే విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన మంత్రులు**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** అనంతపురం నియోజకవర్గంలో సమస్యలపై రాష్ట్ర మంత్రులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అమరావతిలో ఉన్న ఆయన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిశారు. నగరంలో గత కొన్నేళ్లుగా సమస్యగా మారిన నడిమి వంక ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంతో పాటు రాప్తాడు నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో మరువ వంక, నడిమి వంకలకు పెద్ద ఎత్తున నీరు వస్తోందన్నారు. దీని వలన వరదనీరు కాలనీల్లోకి చొచ్చుకెళ్లి చాలా ఇళ్లు నీట మునుగుతున్నాయన్నారు. ఇప్పటికే ఇలాంటి పరిస్థితి ఇటీవల రెండు సార్లు జరిగిందన్నారు. అందుకే ఈరెండు కాల్వల చుట్టూ ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలన్నారు. ఇందుకోసం మొత్తం 88కోట్ల రూపాయల వరకు రక్షణ గోడనిర్మాణానికి అవసరం అవుతుందన్నారు. ఈ మొత్తాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. విధులు వెంటనే వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యల గురించి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. అనంతపురము జిల్లా కేంద్రంకు జిల్లాలోని చాలా ప్రాంతాల వారు విద్యను అభ్యసించడానికి ఎక్కువ మంది పేద మధ్యతరగతి, వెనుకబడిన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు వస్తున్నారన్నారు. వీరిలో ఎక్కువ మంది హాస్టల్లో ఉండి విద్యను అభ్యసిస్తున్నట్లు వివరించారు. అయితే గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్లో ఆవరణములో బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ మూడు ఉన్నాయని అయితే అక్కడ భవనాలు పురాతనమైనవి కావడంతో వర్షాకాలం ప్రారంభం కాగానే వర్షపునీరు రావడం, పై పెచ్చులు ఊడిపోవడం వంటి సమస్యలు ఉన్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు సంఖ్యను దృష్టిలో ఉంచుకొని అదనపు భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 7 నెలల నుంచి మెస్,కాస్మోటిక్ చార్జీలు పెండింగ్ లో ఉండటం వలన వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా పోస్ట్ మెట్రిక్ 2 కోట్ల 3 లక్షల రూపాయలు, ఫ్రీ మెట్రిక్ కోటి 11 వేల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని.. వెంటనే వాటిని మంజూరు చేసి విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకుంటామని.. వసతి గృహాల సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత అన్నారు. పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు త్వరలోనే విడుదలవుతాయని మంత్రి అన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అక్కంపల్లికి చెందిన షేక్షావలి అనే వ్యక్తి మృతి చెందాడు. ఈనెల మూడవ తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అతనిని గమనించిన కుటుంబ సభ్యులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి చికిత్సలు అందించారు. అతను చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందినట్లు వైద్యులను నిర్ధారించారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

## ఆటో అదుపుతప్పి బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మలుపు వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడి షేక్షావలి అనే ఆటో డ్రైవర్ కు గాయాలయ్యాయి. మలుపు వద్ద ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తాపడడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్రంగా గాయపడిన అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పైనుంచి పడి వాచ్‌మెన్‌కు గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని బళ్ళారి బైపాస్ రోడ్డులో ప్రమాదవశాత్తు మేడ పైనుంచి కింద పడడంతో తిమ్మప్ప అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. కనేకల్ మండలంలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన తిమ్మప్ప నగరంలోని బళ్లారి బైపాస్ రోడ్డులో ఉన్న ఓ నిర్మాణంలో ఉన్న భవనంలో వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు. బుధవారం తన విధులలో భాగంగా పైకెక్కి ప్రమాదవశాత్తు కింద పడటంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు అతనిని అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసుల కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం మొదటి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.

## రైలు ఢీకొని వ్యక్తి మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా గార్లదిన్నె రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. రైల్వే ఎస్ ఐ వెంకటేష్ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గోపు ఆనంద్ రెడ్డి, వయస్సు 29 సంవత్సరాలు, తండ్రి లేట్ జి నారాయణరెడ్డి, ఆత్మకూరు మండలం, గొరిదిండ్ల ముట్టాల గ్రామానికి చెందిన వాడిగా పోలీసులు గుర్తించారు. అప్పుల బాధతో లత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారుజ..

## ముదిగుబ్బ ఎంపీపీ భూ అక్రమాలపై సిట్ దర్యాప్తు చేయాలి

### – రెవెన్యూ మంత్రికి వినతి

కదిరి, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ముదిగుబ్బ మండలంలోని అడవి బ్రాహ్మణపల్లి తండాకు చెందిన గిరిజన భూములను ఆక్రమంగా ఆక్రమించి వారి కుటుంబ సభ్యుల పేరిట ఆన్లైన్లో నమోదు చేస్తున్నారని పట్టాదారు పాసు పుస్తకాలు చేసుకొని బ్యాంకుల నందు రుణాలు తీసుకోవడం జరిగిందని, ఆయనపై సిట్ తో ఎంక్వయిరీ చేసి తగు చర్యలు తీసుకోవాలని బుధవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ కు గిరిజన సంఘాల నేతలు అక్కులప్ప నాయక్, శ్రీనివాస్ నాయక్, విష్ణు నాయక్, రవి నాయక్, వెంకటప్రసాద్, చిన్న మస్తాన్ లు ఫిర్యాదు చేశారు. అలాగే పెనుగొండ కియా పరిశ్రమ వద్ద, లేపాక్షి, చిలమత్తూరు, కోడికొండ చెక్పోస్ట్ ఇలా ప్రాంతాలలో 90 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములను ఆయన ఆక్రమించు కున్నట్లు వారు తెలిపారు. ఆయన పై క్రిమినల్ కేసు నమోదు చేసి తదితరులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎంపీపీ భూ ఆక్రమణలపై సిసిఎల్ ఏకీ నివేదిక కోరినట్లు నాయకులతో మంత్రి జరిగిందని వారు వెల్లడించారు. గిరిజనుల భూ ఆక్రమణలపై నిజాలు నిగ్గు తేల్చాలని వారు మంత్రికి కోరారు.



## కామ్రేడ్ బడా. సుబ్బిరెడ్డి స్మారక స్థూపం ఆవిష్కరణ



**కదిరి, మేజర్ న్యూస్ :** ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా పనిచేస్తూ అనారోగ్యం తో మృతి చెందిన కామ్రేడ్ బడా. సుబ్బిరెడ్డి స్మారక స్థూపం ఆవిష్కరణ, సభ బుధవారం ఆయ న స్వగ్రామమైన పరిగి రెడ్డి పల్లి లో జరిగింది. ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాం భూపాల్, సిపిఎం సీనియర్ నాయకులు ఓబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుబ్బిరెడ్డి గత 30 సంవత్సరాల నుండి కదిరి ప్రాంతంలో రైతు, ప్రజా ఉద్యమంలో చురుకుగా పనిచేశాడ న్నారు. జిల్లా వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పై జరిగిన పోరాటాలలో కీలకంగా పనిచేశాడన్నారు. కదిరి ప్రాంతంలో ఎన్.పి. కుంట దగ్గర సోలార్ ప్రాజెక్టు కోసం రైతుల నుండి భూసే కరణ చేసినప్పుడు పరిహారం, పునరావాసం కోసం పార్టీ నిర్వహించిన పోరాటంలో సుబ్బిరెడ్డి ముందుండి పనిచేశాడని గుర్తు చేసుకున్నారు. ప్రజల కోసం పనిచేసిన వారు మరణానంతరం కూడా జీవిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ నరసింహులు, అన్నదాత రామిరెడ్డి, రామకృష్ణ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జంగాలపల్లి పెద్దన్న, లక్ష్మీనారాయణ, జి.ఎల్ నరసింహులు, రైతు సంఘం నాయకులు హరి, కదిరప్ప, ప్రవీణ్ కుమార్, నాగిరెడ్డి, రమణ, శివన్న, రాజారెడ్డి, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు శాంతాబాయి, మున్ని, రమీజా అంగన్వాడి యూనియన్ నాయకురాళ్ళు మాబున్నిసా, సుశీల, సుజాత, భాగ్యమ్మ, స్థానిక పార్టీ నాయకులు బాబ్జాన్, జగన్మోహన్, ముస్తాక్, సాంబ, రామ్మోహన్ పలు ప్రజా సంఘాల నాయకులు వేమన్న, ఆటో పెద్దన్న, రఫీక్, తిరుపాల్, బాలకృష్ణ, ఆంజనేయులు, రాజగోపాల్ పెదబల్లి బాబా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసిన వారి సమస్యలకు పరిష్కారం





పరిగి మేజర్ న్యూస్:మండల పరిధిలోని శిరికోళం పరిగి ఇద్దరు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసిన పెండింగ్లో ఉన్న సమస్యలను బుధవారం ఆర్డీవో ఆనంద్ కుమార్ వారి గ్రామాల్లోకి వెళ్లి వారి సమస్యలను పరిష్కరించారు .అదేవి ధంగా హొన్నంపల్లి ఎండియు వాహనంలో ప్రజలకు రేషన్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు కలువపల్లి విద్యానిధి జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు విద్యార్థులకు ఎలాం టి సదుపాయాలు కల్పించారు అన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించారు

### ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

స్థానిక మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆర్డీవో ఆనంద్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఓపిని చెక్ చేసి హాజరు పట్టికను గత రెండు నెలలుగా ఆసుపత్రిలో డెలివరీ కేసులలో సమస్యలకు సంబంధించిన వివరాలు డెలివరీ రిజిస్టర్ ను సబ్ సెంటర్ భవన నిర్మాణస్థితి క్షేత్ర సాయి సమస్యలను పిఎంసి వార్డు ఐఎల్ఆర్ డ్రగ్ గదిని పరిశీలించారు. అనంతరం రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న రోగుల సేవలు పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హసీనా సుల్తానా ఆర్ ఐ సిద్దేశ్వర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులలో అధికార పార్టీ నాయకుల ప్రమేయాన్ని నివారించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉపాధి హామీల్లో అధికార పార్టీ నాయకుల ప్రమేయాన్ని నివారించాలని, గ్రామాల్లో బోగస్ మాస్టర్ బిల్లులపై దృష్టి పెట్టాలని డిడబ్ల్యూ ఎం. ఏ, ఏ పి డి సుధాకర్ రెడ్డి కి బుధవారం వినతి పత్రాన్ని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు టి.రంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చాలా గ్రామాల్లో ఇళ్లకు తాళాలు వేసి వలసలు వెళ్లడం జరుగుతోందన్నారు. వ్యవసాయ కూలీలకు జీవించే హక్కును కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ చట్టంను పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను అడ్డుకోవాలన్నారు. జిల్లాలలో వర్షాలు సరిగా లేకపోవడంతో ఉన్న గ్రామాలలో పనులు దొరకకపోగా బ్రతకడం కోసం అప్పులు చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు . ఈ అప్పులు తీర్చడానికి ఉన్న గ్రామాలలో పనులు లేవు. దీంతో జీవనం కోసం ఇతర పక్క రాష్ట్రాలకు వలసల బాట పట్టారన్నారు. గ్రామాలలో వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించి, వలసలు నివారించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజు వేతనం రూ. 700 ఇవ్వాలన్నారు.జాబ్ కార్డులో వున్న అడిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పనులు 200 రోజులు పని దినాలు ఇప్పించాలన్నారు . ఉపాధి హామీలో చేసిన పనికి సకాలంలో వేతనాలు చెల్లించాలి. జిల్లాలో ఇప్పటికే చేసిన పనికి 9 వారాల పెండింగ్ బకాయిలు చెల్లించాలన్నారు. ఉపాధి హామీలో రాజకీయ జోక్యాన్ని, ముఖ్యంగా అధికార పార్టీ నాయకుల ప్రమేయాన్ని నివారించాలన్నారు. ఇప్పటికే గ్రామాలు వదిలి వలసలు వెళ్లిన వారిని తిరిగి గ్రామాలకు రప్పించి ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. ఉపాధి హామీ చట్టంలో రాజకీయ జోక్యాన్ని నివారించి, వలసలు ఆపాలని వినతిపత్రం ద్వారా కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెనరాయుడు, బండారు శివ, పెరుగు సంగప్ప, కైరంబి, రామలక్ష్మమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో ఆర్డీవో పరిశీలన..

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ అడవి బ్రాహ్మణపల్లి లోని వందలాది ఎకరాలను అక్రమంగా తన వారి పేరిట అధికారులతో నమోదు చేయించుకున్నారని మంగళవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ చేసిన ఆరోపణలపై వచ్చిన పత్రికా కథనాలలో నిజా నిజాలు గుర్తించడానికి బుధవారం ఆర్డిఓ మహేష్ తన సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. సుమారు 9 సర్వే నంబర్ల పై ఫిర్యాదులు రాగా , సంబంధిత పొలాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చుట్టుప్రక్కల రైతుల నుండి వివరాలు సేకరించారు. సంబంధిత భూములను ఎవరు సాగు చేస్తున్నారు. ఎవరి ఆధీనంలో ఉన్నాయి.. వాటికి ఎవరు హక్కుదారులు తదితర అంశాలపై సత్వరమే దర్యాప్తు నిర్వహించి సమగ్ర నివేదిక అందించాలని తాసిల్దార్ నారాయణ స్వామికి ఆదేశించారు. ఆర్డీవో వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ పోస్టరును ఆవిష్కరించిన తోట ఓబులేసు



శింగనమల,మేజర్ న్యూస్ : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టరును శింగనమల మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట ఓబులేసు ఆవిష్కరించారు. ఈనెల 14న పిఠాపురం వేదికగా నిర్వహించనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తోట ఓబులేసు మాట్లాడుతూ జనసేన అధ్యక్షులు,రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. జనసేన సైనికులం కోసం అనంతపురం జిల్లా నుండి హాజరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, ఆహుడా చైర్మన్ శ్రీ టి వరుణ్ వాహన సదుపాయాలు కల్పించారని అన్నారు. జనసేన పార్టీ 12 ఆవిర్భావ దినోత్సవ సభ చరిత్రలో నిలిచిపోయే విధంగా జయప్రదం చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు,జన సైనికులు పాల్గొన్నారు.

## అగ్నికి కాలి బూడిదైన గొర్రెల మేత..



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని ఇరువెందుల గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు వంకకు నిప్పు పెట్టడంతో పక్కనే ఉన్న పొట్టువామి దగ్ధమైంది. ఇరువెందల గ్రామానికి చెందిన రైతు యం. బాల గంగిరెడ్డి కి చెందిన గొర్రెల మేపు కోసం ఉంచిన 13 ట్రాక్టర్ల వేరుశనగ పొట్టు అంటుకొని పూర్తిగా కాలిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కాలుతున్న పొట్టు వేడికి రెండు ఎకరాల పొలంలో సాగుచేసిన వేరుశనగ పంట కూడ కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సుమారు 5 లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు రైతు బాల గంగిరెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

## జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా కొణిదెల నాగబాబు

**- నియోజకవర్గం జనసేన నాయకులు కె యస్ వెంకటేష్ గుప్తా హర్షం**



మడకశిర, మేజర్ న్యూస్ : శాసన సభ్యుల కోటాలో నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమి ప్రభుత్వంలో భాగంగా జనసేన అభ్యర్థిగా శ్రీ కొణిదెల నాగబాబు పేరును బుధవారం పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఖరారు చేయడం శుభ పరిణామం అని జనసేన పార్టీ నాయకులు వెంకటేష్ గుప్తా తెలిపారు. ఇప్పటికే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్న నాగబాబును జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల నియోజకవర్గం లోని జనసేన నాయకులు, అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.

# అన్ని పంటలకు మద్దతు ధరలు చెల్లించాలి..

**- రైతుల పంటల రుణమాఫీలు వెంటనే అమలు చేయాలి**
**- బిరైతు సంఘం సమన్వయ సమితి నాయకుల డిమాండ్**



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్: అన్ని పంటలకు మద్దతు ధరలు వెంటనే చెల్లించాలని, రైతుల పంటల రుణమాఫీలు వెంటనే అమలు చేయాలని బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర రైతు సంఘం సమన్వయ సమితి పిలుపు మేరకు, రైతు సంఘం సమన్వయ సమితి నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జున, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్. చంద్రశేఖర్ రెడ్డి, అఖిల భారత రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ఆదాయం పెంచుతామని ఎన్నికల ముందు నరేంద్ర మోడీ చెప్పడం జరిగిందన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ పద్ధతుల్లో వారికి అప్పజెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. గతంలో రైతాంగం చేసిన ఉద్యమం నేపథ్యంలో నల్ల చట్టాలను రద్దు చేస్తూ, మద్దతు ధర కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం నూతన వ్యవసాయ మార్కెట్ విధానాల్లో భాగంగా కార్పొరేట్ రంగానికి ధారాధతం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక విధానాల మద్దతు తెలుపుతున్నారు. రాష్ట్రంలో అన్ని రకాల పంటలు పండిన కూడా సరైన గిట్టుబాటు ధర లేక గోడౌన్లలో, కళ్ళల్లో పెట్టుకోవడం జరుగుతోందన్నారు. మిర్చి వేరుశనగ, పప్పు సెనగ, పత్తి అన్ని కూడా గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులకు గురి అవుతున్నారు అన్నారు. గతంలో మిర్చి ధర 25 వేలు ఉంటే రూ. 11 వేలు దాటితే మద్దతు ధర చెప్తామని చంద్రబాబు నాయుడు అంటున్నాడు అన్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే మిర్చి ధర రూ. 25 వేలుకు అందించాలన్నారు. మోడీ చంద్రబాబు రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తున్నామన్నారు. చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ 20 వేలు ఇస్తామని ఇవాళ రబీ ఖరీఫ్ పంటలు కూడా వెళ్లిపోయిందన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేస్తూ, విద్యుత్ సంస్కరణ అమలు చేయకుండా ఉండాలన్నారు. కార్పొరేట్ కంపెనీల రుణాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం ఈరోజు రైతాంగ రుణాలను ఎందుకు మాఫీ చేయలేదన్నారు. 50 సంవత్సరాలు పైబడిన రైతులకు రూ. 10 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాయలసీమలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి రైతన్నకు నీరు ఇవ్వాల్సిన అవసరం ఉందని పోరాటం చేస్తామన్నారు. ప్రాథమిక సహకార సంఘాలను ప్రైవేటీకరణ చేయకుండా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ సమన్వయ సమితి నాయకులు చంద్రశేఖర్, వన్నారెడ్డి, నాయుడు, బండి రామకృష్ణ, వీ.కే కృష్ణుడు, ఏసు రత్నం, హరికృష్ణ, వీరనారప్ప, నాగప్ప, భాషా, రామాంజనేయులు, చంద్రశేఖర్ రెడ్డి, వెంకట్ రాముడు చంద్రప్ప, వెంకటేశులు, విశ్వం పాల్గొన్నారు.

# క్షణికావేశానికిలోనై ఉజ్వల భవిష్యత్తును కోల్పోవద్దు

**- రూరల్ సీఐ రామారావు**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: చిన్న చిన్న వివాదాలు, అహంకారానికి లోనై క్షణికావేశంలో సంయమనం కోల్పోయి వివాదాలలో భాగస్వా మ్యులైన అత్యంత విలువైన జీవితాన్ని, ఉజ్జల భవిష్యత్తును కోల్పోవాల్సి వస్తుంది. మండల పరిధి లోని నాగారెడ్డిపల్లి లో నిర్వహించిన గ్రామ సభలో రూరల్ సీఐ రామారావు పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలు చిన్నపాటి మనస్పర్థలు, వివాదాల కారణంగా గొడవలకు పాల్పడిన, క్షణికావేశానికి లోనై దాడులకు పాల్పడిన, ఆస్తి నష్టం కల్పించిన చట్టపరమైన చర్యల కారణంగా జైలు జీవితం గడపాల్సి వస్తుందని, తద్వారా కుటుంబ సభ్యులు వీధిన పడాల్సి వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ సంయమనం పాటించి వివాదాలను శాంతియుతంగా గ్రామ పెద్దలు, పోలీసుల సహకారంతో పరిష్క రించుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే, ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలను విక్రయించిన, నిషేధిత గంజాయి వంటి మత్తు పదార్థాలను సాగుచేసిన, నాటు సారా తయారు చేసిన విక్రయించినా, తరలించిన, మహిళల పట్ల, బాలికల పట్ల అసభ్య రీతిలో ప్రవర్తించే వారిని శిక్షించడానికి కట్టిన చట్టాలు ఉన్నాయన్నారు. మహిళలు, బాలికల సంరక్షణ కోసం, గృహహింస నిరోధం కోసం, బాల్య వివాహాల నిరోధానికి కఠిన చట్టాలు అమలులో ఉన్నాయన్నారు. వాక్ స్వాతంత్రం పేరిట ఇతరులను దూషించిన, అసభ్యకరమైన పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిత్యం రాకపోకలు సాగించి ప్రజలు, వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి, గ్రామాల్లో అనుమానితులు సంచరిస్తున్న వారి వివరాలు పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రశాంత వాతావరణాన్ని గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని, ప్రజలు సుఖశాంతులతో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పట్నం ఎస్సై రాజశేఖర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ వారి సహకారంతో

## ఉచిత కంటి శిబిరం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్లు లైన్స్ క్లబ్ ఆరి సహకారంతో బెంగళూరుకు చెందిన శంకర్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి పరీక్షలు ఈ నెల ఏడవ తారీఖున శుక్రవారం కనేకల్ మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర ఫంక్షన్ హాల్ నందు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కనేకల్ లైన్స్ క్లబ్ నిర్వాహకులు మరియప్ప తెలియజేశారు. ఈ సందర్భంగా వేలూరి మరియప్ప మాట్లాడుతూ బెంగళూరు శంకర్ ఆసుపత్రి వారిచే ఉచిత కంటి శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. కనేకల్లు శ్రీ చిక్కనేశ్వర స్వామి కళ్యాణ మండపం నందు ఈ నెల 7వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 1గంట వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పిల్లలు, పెద్దలు, వృద్ధులకు అందరికీ కంటి సంబంధిత సమస్యలపై కంటి వైద్య నిపులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్ అవసరం ఉన్న వారిని ఉచితంగా బస్సులో తీసుకుపోయి ఆపరేషన్ చేయించి బెంగళూరులో తిరిగి కనేకల్ కు చేర్చుతామని అన్నారు. కంటి ఆపరేషన్ కు వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ రేషన్ కార్డు జిరాక్స్ రెండు పాస్ ఫొటోస్ ఫోన్ నెంబరు తప్పక తీసుకురావాలని లైన్స్ క్లబ్ నిర్వాహకులు వేలూరి మరియప్ప తెలియజేశారు.

## హిందూ రుద్రభూమి అభివృద్ధికి సహకరించండి

**డిప్యూటి తహసీల్దార్‌కు విన్నవించిన కమిటీ సభ్యులు**



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న హిందూ రుద్రభూమి అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఆ కమి టీ సభ్యులు బుధవారం డిప్యూటి తహసీల్దార్ సురేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆ కమిటీ అధ్యక్షులు చుంచుల నాగప్ప, గౌరవాధ్యక్షులు టంకశాల హనుమంతు మీడియాతో మాట్లాడారు. హిందూ రుద్రభూమి ప్రహరీ గోడ పడిపోయిన చోట కాశీ విశ్వనాథ దేవాలయం, వాష్ రూములు నిర్మించి సౌకర్యాలు కల్పించే దిశగా కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసి, పనులు ప్రారంభించిందన్నారు.. అయితే కొందరు నిర్మాణాలు చేపట్టకుండా అడ్డు తగులుతున్నారన్నారు. వీలైతే అభివృద్ధికి సహకరించాలి గాని అభివృద్ధి కంటకులుగా మారరాదని వారు సూచించారు. తహసీల్దార్ కూడా రుద్ర భూమి అభివృద్ధికి ఆమోదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సూరే సుందర్, గైక్వాడ్ గంగాధర్, బజారు సురేష్ బాబు, పొరాళ్లు ధనార్జున, వడ్డే శ్రీనివాసులు, తట్టే మంజునాథ, కొంతం దేవరాజు, మాసూల్ శ్రీనివాసులు, కాంబ్లి రాజశేఖర్, బూదూరు జగదీష్, దేవరెడ్డిపల్లి రాజేష్, మద్దిలేటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తు చేసుకున్న వికలాంగులందరికీ రుణాలు మంజూరు చేయాలి

### - ఏడీని కలిసి వినతి పత్రం అందించిన దివ్యాంగులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం అందించే ఎన్ ఎఫ్ డి సి స్కీమ్ లోన్ల విషయంలో దరఖాస్తు చేసుకున్న వికలాంగులందరికీ రుణాలను అందించాలని ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి, అనంత దివ్యాంగుల సేవా సమితి సభ్యులు బుధవారం దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలకు సంబంధించి ఎంప్లాయ్ షూరిటీలు, ప్రాపర్టీ డాక్యుమెంట్ల వంటి సడలింపు తొలగించి పూర్తిస్థాయిలో వికలాంగులకు రుణాలను మంజూరు చేయాలని కోరారు. ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ హాలు నిర్మించేందుకు అన్ని మండల కేంద్రాలలో ప్రత్యేకంగా స్థలాలను కేటాయించి పెద్ద ఎత్తున కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు చొరవ చూపాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దివ్యాంగుల పైన దాడులు అధికంగా జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రత్యేక చొరవ చూపాలని పిలుపునిచ్చారు. దివ్యాంగుల హక్కుల చట్టం కు సంబంధించి సంబంధిత పోలీసు అధికారులు ప్రత్యేక చొరవతో దాడులను అరికట్టే దిశగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు. దివ్యాంగులైన మానసిక రోగులపై కూడా అత్యాచారాలకు పాల్పడుతున్న నేపథ్యాల నేపథ్యంలో వారి రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే ఆంజనేయులు, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ హరినాథ్ రెడ్డి, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు వసంత కుమార్, కార్యదర్శి రాజేష్ కళ్యాణదుర్గం మండల అధ్యక్షుడు దొనసమి, కార్యదర్శి ఉద్దీప్ సింహ, అదే అంతర్జా పామిడి విశాల ఫెర్రర్ మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షులు సర్వేశ్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా జాగ్రత్తలు తీసుకోండి...

### - పదవీ విరమణ పొందిన ర్యాంకు ప్రమోటీ ఎస్ఐ, ఎఆర్ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్‌లకు సన్మానం.. మెమొంటోలు అందజేత

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పదవీ విరమణ పొందాక ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు శేష జీవితాన్ని మంచి ఆరోగ్యంతో సుఖంగా గడపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆకాంక్షించారు. జిల్లాలో పని చేస్తున్న ర్యాంకు ప్రమోటీ ఎస్ ఐ రంగస్వామి, ఎ.ఆర్.ఎస్.ఐ తాజుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ నారప్పలు పదవీ విరమణ పొందారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో వీరికి ఈరోజు ఎస్పీ చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... సమాజం కోసం వీరంతా సుమారు మూడు నుంచీ నాలుగు దశాబ్దాలు పాటు సేవలందించి జీవితాలను పునీతం చేసుకున్నారన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉద్యోగ బాధ్యతలను విజయవంతంగా ముగించడం ముదావహమన్నారు. పోలీసుశాఖలో చిన్న ఉద్యోగంతో జీవితం ప్రారంభించి ఎస్ ఐ ఉద్యోగం వరకు ఎదగడం హర్షణీయమన్నారు. పదవీ విరమణ పొందాక అందాల్సిన ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. శేష జీవితంలో కూడా ఉల్లాసంగా జీవించేలా వాకింగ్ , తదితర అలవాట్లను పాటించాలన్నారు. పిల్లల భవిష్యత్తుకు దోహదపడాలని కోరారు. అనంతరం పదవీ విరమణ పొందిన సిబ్బందికి సన్మానం చేశారు. పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. బహుమానాలు మరియు మెమొంటోలు అందజేసి శేష జీవితం సుఖంగా, ఆనందంగా గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు డి.వి.రమణమూర్తి, ఇలియాజ్ బాషా, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు ఇస్మాయిల్, వెంకటేష్ నాయక్, ఆర్ ఐ లు మధు, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, ఆర్ ఎస్ ఐ జాఫర్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, జిల్లా పోలీసు కార్యాలయం పరిపాలన అధికారి రవిరాంనాయక్, పదవీ విరమణ పొందిన పోలీసులు, వారి కుటుంబ సభ్యులు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఎంపీల వైద్యం.. పేదల ప్రాణాలతో చెలగాటం

### - ఎంబీబీఎస్ డాక్టర్ల కంటే శంకర్ దాదాలదే ఆర్భాటం
### - వచ్చీరాని వైద్యంతో ప్రాణాలు తీసేయ్ - విచ్చలవిడిగా సంపాదించిన డబ్బుతో కేసులు మాఫీ చేసేయ్
### - ఆర్ఎంపీల తీరుపై బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఫైర్



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గంలో ఎంబీబీఎస్ డాక్టర్ల కంటే శంకర్ దాదాలదే ఆర్భాటం ఎక్కువగా ఉందని, వచ్చీరాని వైద్యం చేసి పేదల ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడిన క్లిప్పింగ్ విడుదల చేశారు. గత నెల 28వ తేదీన పట్టణంలోని గ్యాస్ గోడౌన్ ఏరియాకు చెందిన పూజారి విజయ్ కుమార్ (28) మృతికి పట్టణానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు చెన్నవీరప్ప కారణమని మృతుడి భార్య శిరీష , తల్లి లక్ష్మీదేవి మీడియాతో మొరపెట్టుకున్నారు. కడుపు నొప్పి తో హారతి ఫిజియో థెరపీ క్లినిక్ నడుపుతున్న ఆర్ఎంపీ మరియు బీపీటి వైద్యులు చెన్నవీరప్ప వద్దకు వెళ్ళామని, విజయ్ కుమార్ కు రెండు సార్లు వైద్యం చేసిన చెన్నవీరప్ప 4 ప్రిస్క్రిప్షన్ లలో వ్యాధి తీవ్రతను బట్టి కాకుండా వ్యాపార ధోరణితో ఎన్ని రకాల మందులు రాసిచ్చారో బాధిత కుటుంబసభ్యులు మీడియాకు ఇచ్చారన్నారు. ఇంత తంతు జరిగితే కనీసం స్థానిక అధికారులతో వాస్తవాలు తెలుసుకోవాల్సిన జిల్లా వైద్యాధికారిణి 5 రోజుల తరువాత తీరికగా వచ్చి తూతూ మంత్రంగా విచారణ చేయడం బాధాకరమన్నారు. చెన్నవీరప్పపై ఎలాంటి కేసు నమోదు కాకుండా టీడీపీ నాయకులు రంగంలోకి దిగి విజయ్ కుమార్ మృతి చెందిన రోజు రాత్రి 2 గంటల వరకు పంచాయితీలు చేసి, ఆర్ఎంపీ వైద్యులు చెన్నవీరప్పతో రూ.3 లక్షలు ఇప్పించినట్లు రాయదుర్గం ప్రజలకు తెలుసన్నారు. అంతే కాకుండా కొందరి అధికారులకు కూడా మామూళ్లు ముట్టజెప్పినట్లు తెలిసిందన్నారు. పేదోడి ప్రాణాలకు విలువ కట్టి, ప్రాణాలు తీస్తున్న వారిని వెనకేసుకు వచ్చి, సమాజానికి ఏమని సందేశం ఇస్తారని ఆయన ప్రశ్నించారు. వచ్చీరాని వైద్యంతో పేద ప్రజలప్రాణాలు తీసేయ్, విచ్చలవిడిగా సంపాదించిన డబ్బుతో కేసులు మాఫీ చేసేయ్, మామూళ్ల తో అధికారులను కొనేసేయ్ ... అనే సందేశం పంపుతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్ఎంపీ వైద్యులు టీడీపీ నాయకుడు కావడంతో కేసులు మాఫీ చేయించారా? అధికారం ఉంటే ఎన్ని అరాచకాలకైనా పాల్పడవచ్చు అనే దానికి ఇది నిదర్శనమా ? అలాంటి ఆర్ఎంపీలకు డీఎంహెచ్ఓ ఈబీ దేవి (ఈ. భ్రమరాంబదేవి) మద్దతుగా వ్యవహరించడం ఎంతవరకు సబబు అని మండిపడ్డారు. అధికారులకు ఇచ్చే మామూళ్ల కంటే సామాన్యుడి ప్రాణం తక్కువా? అని ఆగ్రహించారు. ఆర్ఎంపీ వైద్యులు ఇంట్లోనే ఉన్నా, లేరని చెప్పడంతోనే వెనుదిరగడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. విజయ్ కుమార్ మృతికి కారకుడు ఆర్ఎంపీ వైద్యుడు అని తెలిసినా అతనిని రక్షించడానికే డీఎంహెచ్ఓ ప్రాధాన్యత ఇవ్వడంపై పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. మృతుడి కుటుంబసభ్యులను రాజకీయ ప్రోద్బలంతో భయపెట్టి, మూడు లక్షలు ముట్టచెప్పినట్లు తెలిసిందే అన్నారు. ఆర్ఎంపీ వైద్యం వికటించి మృతి చెందిన విజయ్ కుమార్ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని జిల్లా వైధ్యాధికారులను ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, ఆర్ఎంపీ పై తగు చర్యలు తీసుకుని, బాధిత కుటుంబానికి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## వైద్య ఆరోగ్య శాఖలో క్షేత్రస్థాయి ఉద్యోగుల తీవ్ర అవస్థలు

### - పట్టించుకోని ఉన్నతాధికారులు - సతమతమవుతున్న క్షేత్రస్థాయి సిబ్బంది



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వైద్య శాఖలో కొనసాగుతున్న అప్రకటిత ఎమర్జెన్సీ ఫీల్డ్ స్టాఫ్ తో వెట్టి చాకిరీ చేస్తున్న శాఖ ఉన్నతాధికారులు చిరు ఉద్యోగులు అనారోగ్యం పాలవుతున్న పట్టించుకోని నియంతృత్వ పోకడలో వైద్యశాఖ గత ప్రభుత్వంలో అట్టహాసంగా ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కి కొనసాగింపుగా ఈ కూటమి ప్రభుత్వం లో కూడా అసంక్రమిత వ్యాధులు 3.0 పేరుతో అధికారులు వైద్య శాఖలో అప్రకటిత ఎమర్జెన్సీ చట్టాలను అమలు చేస్తున్నారు.అసంక్రమిత వ్యాధులు 3.0 పనిచేయు విధి విధానాలు ఫీల్డ్ స్టాఫ్ అయినటువంటి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, ఏఎన్ఎం, ఆశ లు ఒక టీం గా ఏర్పడి ప్రతి రోజు 5 కుటుంబ సభ్యులని కలసి ఏఎన్ఎం యాప్ లో ఉన్న నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ 3.0 స్లైడ్ ఓపెన్ చేసి సీ బాక్ ఫారం ఫుల్ చేసి తరువాత బిపి షుగర్ రక్త హీనత మరియు నోటి క్యాన్సరు మరియు రొమ్ము క్యాన్సరు మరియు గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ కి సంబంధించిన ప్రశ్నావళిని ఆ సభ్యుని అడిగి అందులోని అనుమానిత లక్షణాలను గుర్తించి వాటిని పొందుపరచవలెను తరువాత ఆధార్ లింక్డ్ మొబైల్ నెంబర్ కి ఒక ఓటిపి గానీ లేదా బయోమెట్రిక్ డివైస్ ద్వారా తంబు ఇంప్రెషన్ తోటి గాని ఆ కుటుంబ సభ్యుని యొక్క డేటాను యాప్ ల పొందుపరచడం జరుగుతుంది. ఈ తతంగం అంతా కంప్లీట్ అవ్వడానికి సాలిన ఒక వ్యక్తికి అరగంట అవుతుంది ఇలా రోజుకి ఐదు కుటుంబాలు చేయాలనుకుంటే కుటుంబానికి ముగ్గురు అనుకున్న 6 గంటల సమయం అవుతుంది.

ఇందులో ముఖ్యంగా సర్వే చేయు వారు ఎదుర్కొంటున్న సమస్యలు

1) కుటుంబ సభ్యునికి ఆధార్ అప్డేట్ చేపించుకోకపోవడం గాని 2) ఆ సమయంలో ఆ కుటుంబ సభ్యులు అందుబాటులో లేకపోవడం గానీ 3) బయోమెట్రిక్ డివైసెస్ లేకపోవడం ఉన్న వాటికి రీఛార్జ్ ఫీల్డ్ స్టాప్ ఏ వేయించుకోవలసిన పరిస్థితి ఉండడం 4) ఫీల్డ్ స్టాఫ్ కి ఈ ఎన్సిడి 3.0 స్క్రీనింగ్ తో పాటు రొటీన్ డ్యూటీ కి సంబంధించిన విధులు ఉండడం. 5) గ్రామాలలో ముఖ్యంగా వర్గాలుగా ప్రజలు ఉన్నచోట ఎన్సీడీ ఫీల్డ్ స్టాప్ కు తలకు మించిన భారమవుతోంది 6) దీనికి తోడు పీహెచ్ లోని మెడికల్ ఆఫీసర్లు ఇతర క్యాడర్ ఉద్యోగులు ఫీల్డ్ స్టాప్ మీద ఎల్సిడి 3.ఓ పేరుతో కర్ర పెత్తనం చెలాయించడం 7) అంతులేని జూ మీటింగులు వేలపాల లేకుండా జూములు పిహెచ లో మీటింగ్లు వీటిని అటెండ్ అవ్వడంతో పాటు సెక్రెటరీ కి సంబంధించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో గానీ ఇతర బిఫోర్ సర్వేలో గానీ ఈ స్టాప్ పాల్గొనడం మూలంగా ఎన్సిడి 3.0 చేయడం తలక మించిన భారం అవుతుంది ఆదివారాలు కూడా సెలవు లేకుండా పనులు చేయించుకుంటున్నారు దీనివల్ల కుటుంబంతో గడిపే సమయం కూడా లేకుండా పోతుంది ప్రతి నిమిషం ఫోన్ ముందు పెట్టుకొని ఏ అధికారి ఎప్పుడు ఏం ఆదేశాలు ఇస్తారు అని చూస్తూ ఉండాలి ఒకవేళ ఆ అధికారికి పెట్టిన మెసేజ్ కి రిప్లై ఇవ్వడంలో లేట్ అయినా అధికారి తోటి అందరి మధ్యలో చివాట్లు రివాజ్ గా మారిపోయాయి అసలు ఫీల్డ్ స్టాప్ అనంగానే పీహెచ్సీ లోనే కొంతమంది సూపర్వైజర్లకి మిడిల్ ఆఫీసర్లకు వారి ఇంట్లో పని వారి కంటే ఘోరంగా వివక్షత చూపిస్తున్నారు

అసలు అసలు క్యాన్సర్ స్క్రీనింగ్ ఇంటి దగ్గర ఎలా చేస్తారు అని చెప్పి డాక్టర్స్ కి కానీ ఈ ప్రోగ్రాం డిజైన్ చేసిన అధికారులకు గాని కనీస అవగాహన కూడా లేకుండా మొదలుపెట్టారు ఇందులోని కొన్ని ప్రశ్నలను కుటుంబ సభ్యుల ముందు అడగడంలో చాలా ఇబ్బందులకు గురవుతున్న చివాట్లు తినాల్సి వస్తున్న ఫీల్డ్ స్టాంప్ భరిస్తూ పని చేస్తున్నారు. ఇందులో ముఖ్యంగా స్త్రీలకు సంబంధించిన నెలసరికి మరియు వారి పర్సనల్ కలయిలకు సంబంధించిన ప్రశ్నావళిని కుటుంబ సభ్యుల ముందు అడగడం ఏవైనా లక్షణాల గురించి చూడాలి అన్న కనీసం ప్రైవసీ అనేది లేదు దీనిని అధికారులు గుర్తించి ఎల్సిడి 3.0ఇంటింటికి కాకుండా విలేజ్ లో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ లో వారికి చేసే విధంగా ఆదేశాలిస్తే ఫీల్డ్ స్టాఫ్ కి కొంత లో కొంత ఉపశమనం ఉంటుంది



## గ్రౌండ్ వ్యాలిడేషన్ పనుల తనిఖీ

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని పి. నారాయణపురం సచివాలయం నందు రీ సర్వే అధికారులు గ్రౌండ్ వ్యాలిడేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా ఇటీవల జయపురం గ్రామ రెవెన్యూ నందు భూముల రీ సర్వే లో రైతులకు నోటీసు అందజేసి భూములు కొలవడం అందరికీ తెలిసిన విషయమే, తదుపరి భూముల గ్రౌండ్ ట్రూతింగ్ జరిగిన రైతుల భూములకు సంబంధించి గ్రౌండ్ వ్యాలిడేషన్ కార్యక్రమం జరుగుతుండడంతో బుధవారం రోజున గ్రౌండ్ వ్యాలిడిషన్ పనులను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ మాట్లాడుతూ రీ సర్వే పూర్తి అయిన రైతులందరూ గ్రౌండ్ వ్యాలిడేషన్ కార్యక్రమంలో భూముల మధ్య వ్యత్యాసం ఒక 5 సెంట్లు అటు ఇటు తేడాతో ఒకరికి ఒకరు సమన్వయంతో సమస్య పరిష్కారం కోసం రీ సర్వే అధికారులకు సహకరించి గ్రౌండ్ వాలిడేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్ , మరియు తహసీల్దార్, మహబూబ్ బాషా, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, పి నారాయణపురం గ్రామ సర్పంచ్ హనుమంతు రెడ్డి, మండల సర్వేయర్, ఆయేషా సిద్ధికి సర్వే సిబ్బంది, రాము, ఓబుళపతి, శివ, అశ్విని, గీత గ్రామ రెవెన్యూ అధికారి గోపాల్ రైతులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

కదిరి, మేజర్ న్యూస్ :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్ర ప్రదేశ్ తరగతుల సంక్షేమ గురుకుల విద్యాల యాల్లో 2025 -26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశపరీక్ష ద్వారా జూనియర్ ఇంటర్మీడియట్ (ఇంగ్లీష్ మాధ్యమం) ప్రవేశమునకు బాలు రు, బాలికలు నుండి దరఖాస్తులు ఆహ్వానించ బడుతున్నాయి. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను 15.2 .25 నుంచి 15. 3.25 వరకుఆన్లైన్ ద్వారా సమర్పిం చాలని మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడి తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాలు శ్రీ సత్య సాయి జిల్లా కన్వీనర్ ప్రిన్సిపల్ టీ.రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా కన్వీనర్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా ఇందు బాలికలకు టేకులోడు, గుడిబండ, నసనకోట. బాలురకు లేపాక్షి, గుండుమల కళాశా లాలు ఉన్నాయని, ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 15వ తేది లోపల ఆన్లైన్లో అప్లై చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.

## జైలుకి బెయిల్‌కి మధ్య ఊగిసలాడుతున్న జగన్ రెడ్డి..

### - జనసేన పార్టీ యువ నాయకులు, అడ్వకేట్ వెంకట సాయి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జైలుకి.. బెయిల్ కి మధ్య ఊగిసలాడుతూ అభద్రత భావంతో పవన్ కళ్యాణ్ పై వ్యాఖ్యలు చేస్తున్నారని జిల్లా జనసేన యువ నాయకులు, అడ్వకేట్ వెంకట సాయి అన్నారు. ప్రతిపక్ష హోదా విషయంలో అసెంబ్లీ నామ్స్ అంగీకరించవని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానిస్తే... దాన్ని జీర్ణించుకోలేని జగన్మోహన్ రెడ్డి పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారని మండిపడ్డారు. ఆయన ప్రజలు చీ కొట్టినా ఇంకా బుద్ధి లేకుండా మాట్లాడుతున్నారని, తమ అధినేత జనసేన రాష్ట్ర అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై మరోసారి నోటు దురుసు ప్రదర్శిస్తే జనసైనికుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని వెంకట సాయి హెచ్చరించారు.

## కిశోర బాలికల జీవన ప్రగతి కార్యక్రమం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోటపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు బుధవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో కిషోర్ బాలికల జీవన ప్రగతి కార్యక్రమం నిర్వహిం చారు. పాఠశాలలోని విద్యార్థినిల కు ర్యాలీ మానవహారం ఏర్ప డ్డారు . ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి మాట్లాడుతూ సమా జంలో బాలికలు ఎదుర్కొంటున్న ఒత్తిడిలను, సమ స్యలను అధిగమించి విద్యావంతులుగా ఎదిగి ఉన్నత స్థానా లకు చేరాలన్నారు. అనంతరం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించడంతోపాటు 1098, 100, 112, 181 హెల్ప్ లైన్ ల గురించి అవగాహన కల్పించి బాల్య వివా హాల నియంత్రణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. బాల బాలికలు నియంత్రణ వయసులో వివాహం చేసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు వేమ నారాయణ, శ్రీనివాసులు సలోమి మహమ్మద్ రఫీ, మహిళా కార్యదర్శి ఫాతిమా, అంగన్వాడి కార్యకర్తలు భాగ్యమ్మ సాయి లక్ష్మి, స్వరూప మాధవి మంజుల, ఆరోగ్య సిబ్బంది పద్మ, ఆయేషా, రమణమ్మ, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో అనంతపురం హాస్పిటల్‌లో అత్యాధునిక క్యాన్సర్ సేవలు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ బుధవారం విజయవాడ నుండి రాష్ట్ర నోడల్ అధికారి (కాంప్రహెన్సివ్ క్యాన్సర్ కేర్) డా. రమేష్ బాబు ఒక్టావో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ నుండి అసోసియేట్ కన్సల్టెంట్ ప్రభంజన్ సేథ్, శారదానగర్ ప్రస్తుత క్యాన్సర్ విభాగం మరియు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద గల ప్రదేశాలను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్శనలో, భవిష్యత్తులో నిర్మించాల్సిన క్యాన్సర్ చికిత్స విభాగానికి అవసరమైన నిర్మాణానికి సంబంధించిన డ్రాయింగ్స్ మరియు ఆర్కిటెక్చరల్ డిజైన్లు ఒక నెల రోజుల్లో సిద్ధం చేసి, AERB అనుమతి కోసం పంపేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్ట్‌లో అత్యాధునిక క్యాన్సర్ చికిత్స పరికరాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నారు, అందులో ముఖ్యంగా: లీనియర్ యాక్సిలరేటర్, బ్రాకీథెరపీ యూనిట్, సిమ్యులేటర్, డోసిమెట్రీ ఎక్విప్‌మెంట్. మోల్డ్ రూమ్ ఎక్విప్‌మెంట్, సర్జికల్ ఆంకా లజీ , మెడికల్ ఆంకాలజీ విభాగాల కోసం అవసరమైన పరికరాలు, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ ఎక్విప్‌మెంట్. బయో సేఫ్టీ క్యాబినెట్ఈ కమిటీ మొదట ఆసుపత్రిని సందర్శించి ప్రస్తుత ఖాళీ స్థలాన్ని, భవనాలను పరిశీలించింది. ఇంజినీర్లు ప్రదేశానికి సంబం ధించిన సైట్ లేఅవుట్ ప్లాన్‌లను సమర్పించారు. తదుపరి వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. మణిక్యరావు పర్యవెక్షకులు డాక్టర్ కే ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు ను కలిసి ఈ ప్రాజెక్ట్ వివరాలను తెలియ జేయడం జరిగింది. రేడియేషన్ ఆంకాలజీ విభాగం ప్రొఫెసర్ , హెచ్ఓడీ డా. జి.వి. సతీష్ కుమార్ అసోసియేట్ ఆంకాలజీ డాక్టర్ జె. ప్రశాంతి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆంకాలజీ డాక్టర్ దినకర్, రేడియేషన్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీ ఎస్. ప్రదీప్, ఏపీ ఎం ఎస్ ఐ డి సి డిఈ రామకృష్ణ, నవీన్ వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ చైతన్యంతోనే అభివృద్ధి సాధ్యం

### - ప్రతి మహిళ విద్యావంతురాలు కావాలి - ఎస్పీ వి. రత్న





కదిరి, మేజర్ న్యూస్ : ప్రతి మహిళ చైతన్యవంతురాలు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. మహిళ విద్యావం తురాలు అయితే ఆ కుటుంబం అన్ని రంగాలుగా అభివృద్ధి చెందుతుందని జిల్లా ఎస్పీ వి. రత్న పేర్కొన్నారు. బుధవారం కదిరి పోలీసులు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మహిళా చైతన్య సదస్సును పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించగా జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇటీవల కాలంలో మహిళలపై అత్యా చారాలు, దాడుల పై కఠిన చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ వివరించారు. ఏమైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100, స్థానికంగా ఉన్న పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా నే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీని మహిళలు పూలమాలలు దృశ్యాలవులతో సన్మానించారు. కార్యక్రమం మొదటగా మున్సిపల్ కార్యాలయం నుంచి టవర్ క్లాక్ మీదుగా పట్టణ సీఐ నారాయణరెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి ఆర్డీవో ఎన్ఎస్ఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ , వివిధ శాఖల అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వార్డు సచివాలయ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి

### - డిఎంహెచ్‌వోను కలిసిన ఏపీఎన్జీవో నాయకులు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపు రము జిల్లా ఎపి ఎన్జీజిఓ అసోసియేషన్ ఆద్వర్యంలో గౌరవ డిఎం , ఎచ్ఓ ని కలిసి గ్రామ/వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న గ్రేడ్ , ఎఎన్ఎం లకు ఎంపీఎచ్ఎ ( ఎఫ్ ) లు గా పదోన్నతులు వెంటనే కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మాధవ మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిఎం ఎచ్ఓ ని కోరడమైనది. అదేవిదంగా జిల్లా అధ్యక్షులు బి.చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫైల్స్ పరిష్కారం చేయాలని కోరడమైనది. అదేవిదంగా జిల్లా కార్యదర్శి డి.చంద్రమోహన్ మాట్లాడుతూ గ్రేడ్ %×××% ఎఎన్ఎం ల నుండి ఎంపీఎచ్ఏ (ఎఫ్ ) లు గా ప్రమోషన్లు కల్పించాలని కోరడమైనది. ఈ సమస్యలపై డిఎమ్ %ఆ% ఎచ్ఓ సానుకూలంగా స్పందిస్తూ ప్రమోషన్లు ఈ నెల 20వ తేదీలోపల పూర్తి చేస్తామని తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.మాధవ , జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.చంద్రశేఖర రెడ్డి, డి.చంద్రమోహన్ , సిటీ కార్యదర్శి పి.శ్రీధర్ బాబు , శింగనమల తాలూకా అద్యక్షులు అక్కులప్ప గ్రామ, వార్డు సచివాలయ ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## ఎర్రగుడి గంగమ్మ దేవస్థానంలో వేలంపాట..

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని గంగాదేపల్లి గ్రామంలో ఎర్రగుడి గంగమ్మ అమ్మవారి దేవస్థానంలో బుధవారం వివిధ హక్కులపై బహిరంగ వేలం పాట నిర్వహించారు. ఈ ఏడాదిలో అమ్మవారికి ఆలయం ఆవరణలో టెంకాయలు పూయ సామాగ్రి విక్రయించుకొను హక్కు రూ.4 లక్షల60 వేలు కంబగిరి, హెూటల్ మరియు చిల్లర అంగళ్లు కొరకు రూ 1 లక్ష 95 వేలు పి. లక్ష్మీనరసమ్మ, వసతి గదులు, సప్లయర్ సామాన్లు బాడుగకు ఇచ్చు కొరకు రూ 4 లక్షల72 వేలు శంకర్ నారాయణ పాట పాడినట్లు ఆలయ ఈవో రామాంజనేయులు తెలిపారు. తలనీలల వేలం పాటకు ముందుకు ఎవరు పాటదారులు రాకపోవడంతో ఈ పాటను వాయిదా వేసినట్టు తెలిపారు. ఈ వేలంపాటలో పర్యవేక్షణ అధికారి అశ్వర్థ పప్పూరు ఈవో శ్రీ ఎం.వి సుబ్రహ్మణ్యం, గ్రామ పెద్దలు జయరాం రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో మంత్రులను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

**నడిమి వంక, మరువ ప్రొటెక్షన్ వాల్ కి నిధులివ్వండి**

**జలనవరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కు దగ్గుపాటి విజ్ఞప్తి**

**బీసీ హాస్టల్స్ లో నూతన భవనాలు, మెస్, కాస్మోటిక్ చార్జీల అంశంపై మంత్రి సవితను మంత్రి సవితను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఎమ్మెల్యే విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన మంత్రులు**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

అనంతపురం నియోజకవర్గంలో సమస్యలపై రాష్ట్ర మంత్రులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అమరావతిలో ఉన్న ఆయన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని కలిశారు. నగరంలో గత కొన్నేళ్లుగా సమస్యగా మారిన నడిమి వంక ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంతో పాటు రాప్తాడు నియోజకవర్గంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో మరువ వంక, నడిమి వంకలకు పెద్ద ఎత్తున నీరు వస్తోందన్నారు. దీని వలన వరదనీరు కాలనీల్లోకి చొచ్చుకెళ్లి చాలా ఇళ్లు నీట మునుగుతున్నాయన్నారు. ఇప్పటికే ఇలాంటి పరిస్థితి ఇటీవల రెండు సార్లు జరిగిందన్నారు. అందుకే ఈరెండు కాల్వల చుట్టూ ప్రొటెక్షన్ వాల్ నిర్మించాలన్నారు. ఇందుకోసం మొత్తం 88కోట్ల రూపాయల వరకు రక్షణ గోడనిర్మాణానికి అవసరం అవుతుందన్నారు. ఈ మొత్తాన్ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. విధులు వెంటనే వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యల గురించి బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కలిశారు.



అనంతపురము జిల్లా కేంద్రంకు జిల్లాలోని చాలా ప్రాంతాల వారు విద్యను అభ్యసించడానికి ఎక్కువ మంది పేద మధ్యతరగతి, వెనుకబడిన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు వస్తున్నారన్నారు. వీరిలో ఎక్కువ మంది హాస్టల్లో ఉండి విద్యను అభ్యసిస్తున్నట్లు వివరించారు. అయితే గిల్డ్ ఆఫ్ సర్వీస్ స్కూల్లో ఆవరణములో బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్ మూడు ఉన్నాయని అయితే అక్కడ భవనాలు పురాతనమైనవి కావడంతో వర్షాకాలం ప్రారంభం కాగానే వర్షపునీరు రావడం, పై పెచ్చులు ఊడిపోవడం వంటి సమస్యలు ఉన్నట్లు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు సంఖ్యను దృష్టిలో ఉంచుకొని అదనపు భవనాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా 7 నెలల నుంచి మెస్,కాస్మోటిక్ చార్జీలు పెండింగ్ లో ఉండటం వలన వలన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా పోస్ట్ మెట్రిక్ 2 కోట్ల 3 లక్షల రూపాయలు, ఫ్రీ మెట్రిక్ కోటి 11 వేల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని.. వెంటనే వాటిని మంజూరు చేసి విద్యార్థులు ఇబ్బంది పడకుండా చూడాలన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకుంటామని.. వసతి గృహాల సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత అన్నారు. పెండింగ్లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలు త్వరలోనే విడుదలవుతాయని మంత్రి అన్నారు.

# పని మేము చేయిస్తుంటే.. ఫోటోలు మీరు తీసుకుంటారా

**మేయర్ వసీం పై టీడీపీ నాయకుల ఆగ్రహం**

**ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో గుల్జార్ పేటలో అపరిశుభ్రతకు విముక్తి**

**మీ ఇంటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో దగ్గుపాటి దృష్టికి సమస్యలు**

**ఎమ్మెల్యే ఆదేశాలతో పరిశుభ్రత పనులు చేపట్టిన మున్సిపల్ సిబ్బంది**

**పనులు తానే చేయిస్తున్నట్టు మేయర్ కలరింగ్**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి**

ప్రజా సమస్యల్ని గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా మేము పని చేస్తుంటే..అక్కడికి వచ్చి తామే పనులు చేయిస్తున్నట్టుగా మేయర్ వసీం ఫోటోలకు ఫోజులిస్తున్నారని స్థానిక టిడిపి నాయకుడు ముస్తాక్, కార్పొరేటర్ జనబలం బాబా, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ మోహన్ కుమార్, టీడీపీ నాయకుడు ఖలందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చొరవతో గుల్జార్ పేటలో గత దశాబ్దన్నర కాలంగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించింది. ఇటీవల ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గుల్జార్ పేటలో మీ ఇంటికి-మీఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. గుల్జార్ పేటలో ఎన్నో సంవత్సరాలుగా స్కావెంజర్ కాలువ క్లీనింగ్ చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎమ్మెల్యే దగ్గుపాటి మున్సిపల్ అధికారులను పిలిపించి..ఎందుకు ఈ సమస్య ఉందని ఆరా తీశారు. వెంటనే కాలు వను శుభ్రం చేయాల న్నారు. అలాగే రంజాన్ మాసం వస్తున్న నేపథ్యంలో మసీదు చుట్టు ప్రక్కల



ప్రాంతంలో కాలువలు ప్రతి రోజు శుభ్రం చేయాలని..చెత్తా చెదారం రోడ్ల పై ఉండకూడదని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో రంగంలోకి దిగిన మున్సిపల్ సిబ్బంది గుల్జార్ పేటను పరిశుభ్ర వాతావరణంలో ఉండేలా చేశారు. అయితే మూడు రోజులుగా ఎమ్మెల్యే ఆదేశాలతో మున్సిపల్ సిబ్బంది పనులు చేస్తుంటే.. మేయర్ వసీం ఇక్కడికి వచ్చి తానే పనులు చేయిస్తున్నట్టుగా ఫోటోలు తీయిం చుకున్నారని స్థానిక టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మేయర్ వసీంకు ప్రజా సమస్యల మీద చిత్తశుద్ధి ఉంటే ఇన్ని రోజులు ఎందుకు పని చేయించలేదని నిలదీశారు. నీ సొంత డివిజన్ అయిన 38వ డివిజన్ లో పందులు, దోమలు స్వైరవిహారం చేస్తున్నాయని.. ఎక్కడ చూసినా చెత్తా చెదారం ఉందని.. ముందు వాటి గురించి చూడాలన్నారు. పనులు మేము చేస్తుంటే.. ఫోటోలు మీరు తీయించుకుంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఎమ్మెల్యే చొరవ పై గుల్జార్ పేట కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నా రు. ఇన్ని రోజులుగా తమ సమస్యను ఎవరికి చెప్పినా పట్టించుకోలేదని.. ఎమ్మెల్యేకి ?ఒక్క మాట చెప్పగానే పరిష్కారం చూపించారని కాలనీ వాసులు అన్నారు.



# నేషనల్ హ్యూమన్ రైట్స్ విద్యా విభాగం జిల్లా ఉపాధ్యక్షుడుగా చంద్రమోహన్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జాతీయ మానవ హక్కుల సంఘం ఎన్ ఎస్ హెచ్ ఆర్ విద్యా విభాగం జిల్లా ఉపాధ్యక్షుడుగా చంద్రమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో ఆ సంఘం తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు సాయితేజ కొండిశెట్టి చేతుల మీదుగా, జిల్లా న్యాయ సలహాదారుడు లాయర్ ఓబులపతి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కేశవ్ సమక్షంలో చంద్రమోహన్ ను అనంతపురం జిల్లా విద్యా విభాగం ఉపాధ్యక్షుడుగా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి చోట హక్కుల ఉల్లంఘనలు సర్వ సాధారణమైపోయింది. అంతేకాకుండా విద్యారంగంలో నెలకొన్న సమస్యలు, విద్యార్థుల అవసరాలను తెలుసుకొని వాటి పట్ల అవగాహన చేసుకొని పోరాడాలని సూచించారు. ఈ తరుణంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ఎన్ ఎస్ హెచ్ ఆర్ తరపున మనం గట్టిగా హక్కుల ఉల్లంఘనలు పై పోరాడాలని పిలుపునిచ్చారు. ఎక్కడా హక్కుల ఉల్లంఘనలకు తావు లేకుండా చూడాలని కోరారు. వీటి కోసం ఎంత దూరమైనా వెళ్ళాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహించడానికి కార్యాచరణ త్వరలోనే రూపొందిస్తామని వారు తెలియచేశారు. అంతే కాకుండా నూతనంగా నియమింపబడ్డ చంద్రమోహన్ ను వారు అభినందించారు. హక్కుల ఉల్లంఘనలు పై పోరాడాలని వీటి పై అవగాహన సదస్సులు ప్రతి ఒక్క పాఠశాల, విద్యాలయాలలో నిర్వహించాలని వారు కోరారు. అంతే కాకుండా నూతనంగా నియమింపబడ్డ చంద్రమోహన్ సమాజం లో ఏ సమస్య తలెత్తినా ముందుండి పోరాడతానని తెలియజేశాడు. అలాగే తన పై విశ్వాసం ఉంచి ఈ భాధ్యత తనకు అప్పజెప్పడంపై అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా సభ్యులు మాకే హరీష్, మనోజ్, టింకు, వెంకట్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

**జగన్ నేరస్తుడికి ఎక్కువ...**

# ప్రతిపక్ష నేతకు తక్కువ..

**ప్రజలు చీదరించుకుని చీ కొట్టిన బుద్ధి రాలేదు...**

**ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై జగన్ వ్యాఖ్యలు హేయం...**

**జనసేన రాష్ట్ర కార్య నిర్వహణ ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నేరస్తుడికి ఎక్కువ ప్రతిపక్ష నేతకు తక్కువని జనసేన రాష్ట్ర కార్యనిర్వాహన ప్రధాన కార్యదర్శి భవాని రవికుమార్ అన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై జగన్ చేసిన వ్యాఖ్యలు హేయ మైనవని ఖండించారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ.. వై నాట్ 175 అంటూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి 11 సీట్లకే పడిపోయిన జగన్మోహన్ రెడ్డి 100 శాతం స్ట్రైక్ రేట్ తో పోటీ చేసిన ప్రతి స్థానంలో విజయం సాధించిన పవన్ కళ్యాణ్ గురించి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ నుంచి ఒక్కొక్కరు వెళ్ళిపోతుంటే అభద్రతాభావంతో జగన్మోహన్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నార న్నారు. ప్రజలు చీత్కరించి చీకొట్టిన జగన్మోహన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదు. జనసేన ఆవిర్భావ సభ అనంతరం రాష్ట్రంలో జరిగే రాజకీయ మార్పుల నేపథ్యంలో ఆయనలో వణుకు స్పష్టంగా కనిపిస్తోందని... పవన్ కళ్యాణ్ ను మరోసారి విమర్శిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని భవాని రవికుమార్ హెచ్చరించారు.

# సీనియార్టీ లిస్టు అభ్యంతరాలను సవరించాలి...

**డిఈఓ కి ఏపీటీఎఫ్ వినతి**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జిల్లా విద్యాశాఖ అధికారి అధికారిక వెబ్సైట్ లో ఇటీవల విడుదల చేసిన సీనియారిటీ లిస్టు పై అభ్యంతరాలను ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షులు రాయల్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి నర్సింహులు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి కి ప్రాతినిధ్యం చేస్తూ.. ఇటీవల జిల్లా విద్యాశాఖ శాఖ అధికారిక వెబ్సైట్ లో విడుదల చేయబడ్డ తాత్కాలిక సీనియారిటీ లిస్టు వివరాలు పై జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుల నుండి వస్తున్న అభ్యంతరాలపై ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ మీ దృష్టికి తీసుకురావడం ఏమనగా అన్ని సబ్జెక్టుల నందు అన్ని కేడర్ల లో నమోదు కాబడ్డ ఉపాధ్యాయుల వివరాలు వేలాది తప్పులు దొల్లడం జరిగింది అనేక సబ్జెక్టుల నందు డేట్ అఫ్ అపాయింట్మెంట్ ఇన్ ది ప్రెసెంట్ క్యాడర్ కింద యాక్చువల్ తేదీని వేయకుండా డేట్ అఫ్ ఇనిషియల్ అపాయింట్మెంట్ డేట్ ని పొందుపరచడం జరిగింది.

దీనివల్ల జాబితా లో భారీగా తారుమారు అయింది ఇందులో కొన్ని వ్యక్తిగత పొరపాట్ల వల్ల మరికొన్ని డిఈఓ కార్యాలయ సిబ్బంది నమోదు చేయడంలో భాగంగా పేర్లు అన్ని కూడా తారుమారు అయ్యాయి వేలాది మంది జూనియర్లు సీనియార్టీ లిస్టులో పైకి వచ్చారు సీనియర్లు జూనియర్లుగా కింద నమోదు చేయబడ్డారు కావున తక్షణమే మరొకసారి కార్యాలయ సిబ్బంది జాబితాలను సరిచేసి విడుదల చేసినట్లయితే అభ్యంతరాల సంఖ్య భారీగా తగ్గే అవకాశం ఉంది. కావున తక్షణమే మరొకసారి లిస్టులను పునః పరిశీలించి విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు రమణ వన్నప్ప సర్దార్ వలి ఓబులేసు కలియుల్లా భాగ్యరాజ్ తిప్పే స్వామి చిదంబరెడ్డి హిమగిరి పుల్లయ్య హనుమంతు శ్రీనివాసులు సుంకన్న రంగా నాయుడు సోహెల్ మన్సూర్ కలీముల్లా తదితరులు పాల్గొన్నారు.